చకోరి సోడిముల్తాని
ప్రెశిడెంటు
పెజిటబుల్
హేర్ ఆయిల్
RATHOD TRADING CO. Madras-1

ఆంధ్రపత్రిక

300141

అన్ని చర్మ వ్యాధులకు
అమృతాంజన్
వాడి
తామరమందునే
వాడుడు
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 41. సంచిక 254 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 18-12-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

కృషిక్, ప్రజాపార్టీలతో ఎన్నికల మైత్రికి పార్లమెంటరీబోర్డు సమ్మతి

కేరళ అసెంబ్లీ కాంగ్రెస్ సభ్యులకు పరిమితస్వేచ్ఛ

కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయం: ప్రధాని నెహ్రూతో తానుపిల్లే చర్చలు

న్యూఢిల్లీ, డిశంబరు 16: ఇటీవల తిరువాంకూర్-కొచ్చి పి.ఎస్.పి. ప్రభుత్వానికి తమ తోడ్పాటును ఉపసంహరించుకుంటూ రాష్ట్ర కాంగ్రెసుపార్టీ చేసిన నిర్ణయంపట్ల ఇప్పట్లో అక్కడి సూర్యనారాయణన్ కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నారు. శాసనసభా కార్యక్రమంలో కొన్ని కొన్ని నిర్దిష్టాంశాలమీద కాంగ్రెసు సభ్యులకు వోటింగ్ స్వేచ్ఛ నివ్వటానికి కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడు రెండుగంటలసేపు అ సమస్యమీద చర్చించినమీదట నిర్ణయించినట్లు తెలుస్తున్నది. నేటి చర్చలను ఆధారంగా చేసుకుని, తిరువాంకూర్-కొచ్చి కాంగ్రెసు శాసనసభ్యులు తమ ప్రభుత్వంపట్ల ఏ అంశంపట్ల ఏ విధంగా వ్యవహరించాలో సూచిస్తూ, అధ్యక్షుడు నెహ్రూతో ఒక ఆదేశాన్ని తయారుచేస్తున్నట్లు తెలుస్తున్నది.

పి. ఎస్. పి. ప్రభుత్వం త్వరలో కూలిపోతామన్న మాటమీద నిలబెట్టుకోలేక కనుక, ఏ అంశాన్ని పట్టి దానికి వ్యతిరేకంగా వ్యవహరించే హక్కు ఇవ్వాలని తిరువాంకూర్-కొచ్చి కాంగ్రెసు నాయకుడు మాధవన్నాయర్ కోరినట్లు తెలుస్తున్నది.

నెహ్రూతో తానుపిల్లె సంప్రదింపులు

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం కావటానికి ముందు తిరువాంకూర్-కొచ్చి ముఖ్యమంత్రి తానుపిల్లె నెహ్రూను కలుసుకున్నారు. తాను ఎల్లప్పుడూ కాంగ్రెసుపార్టీతో సహకరించి పార్టీ సూచనలన్నిటిని పాటించాలనే ప్రయత్నిస్తున్నట్లు అయన నెహ్రూకు చెప్పినట్లు తెలుస్తున్నది. అయన నెహ్రూతో జరిపిన రెండు సమావేశాల్లోనూ ఒకసారి తిరువాంకూర్-కొచ్చి కాంగ్రెస్ నాయకుడు పూధపన్ నాయర్ కూడా ఉన్నారు.

తానుపిల్లె నేడు ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఆచార్య నరేంద్ర దేవునూ, మాజీ అధ్యక్షుడు కృపలానీనీ కలుసుకున్నారు.

ఢిల్లీ కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికల్లో అక్రమాలు

కాంగ్రెసు సమావేశానికి ఢిల్లీనుంచి జరిగిన ప్రతినిధుల ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులమీద కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడు ముగ్గురు ప్రతినిధులపై కఠినచర్య తీసుకున్నది. వీరిలో ఇద్దరు స్త్రీలు.

ఢిల్లీ మాజీడిప్యూటీముఖ్యమంత్రి శివదయాళ్ సహా, శ్రీమతి మక్ మోహినీ సిగాల్, శ్రీమతి పుష్పలతాదేవి (ఎం. ఎల్. ఎ.) కూడా ప్రతినిధులుగా కానీ, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులుగా గానీ వ్యవహరించ వీలులేదని బోర్డు తాత్కాలిక ఉత్తరువు ఇచ్చింది. బోర్డు ఫునర్విచారణ జరిగేవరకూ ఈ ఉత్తరువు అమలులో ఉంటుంది.

ఢిల్లీ కాంగ్రెస్‌లో కలతలు

ఢిల్లీ ముఖ్యమంత్రి బ్రహ్మప్రకాశ్ విశ్వాసప్రకటన తీర్మానాన్ని సాధించాలని అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 18 మంది సమర్పించిన వినతికి మోదనూ, ఢిల్లీ కాంగ్రెసులో వివాదాలను కొన్నిటినీ పార్లమెంటరీబోర్డు నేడు చర్చించింది. నిర్ణయ మేమీ జరగలేదు. బ్రహ్మప్రకాశ్ కొన్ని నెలల కిందటే విశ్వాసప్రకటన తీర్మానాన్ని ప్రతిపాదించి నెగ్గిఉన్నారు.

ఆంధ్రనాయకులతో తాము జరిపిన చర్చలపై సభ్యులకు శ్రీ మెహతా వివరణ

పొత్తు ఆచరణ సాధ్యమేనని కాంగ్రెస్ అగ్రనాయకుల అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16; ఆంధ్రరాష్ట్రంలో ప్రజా, కృషిక్ లోక్ పార్టీలతో ఎన్నికమైత్రిని సాధించటానికి కాంగ్రెస్ నాయకులు జరుపుతున్న ప్రయత్నాలవల్ల కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు స్థూలంగా అమోదం వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర నాయకులతో సంప్రదింపులు జరిపివచ్చిన కాంగ్రెస్ కార్యదర్శి బల్వంతరాయ్ మెహతా ఏ అంశాల మీద మైత్రి కుదుర్చుకోన బోతున్నదీ వివరించారు.

ఆ అంశాలు ఈవిధంగా ఉన్నవి:

(1) అభ్యర్థుల నిర్ణయానికి సమిష్టి నిర్ణయసంఘం ఏర్పాటుచటం.

(2) ఎన్నికల ప్రణాళిక, కార్యక్రమాలను సమిష్టిగా తయారుచేయటం.

(3) ఎన్నికలప్రచారం మొదలైన వాటికి సమిష్టి యంత్రాంగం నెలకొల్పటం.

(4) శాసనసభలో ఒక 'గ్రూపు'గా వ్యవహరించటం.

ఈ పద్ధతిమీద ఎన్నికలమైత్రి అవసరమనీ, సాధ్యంకూడా అవుతుందనీ కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు అభిప్రాయపడినట్లు, బల్వంతరాయ్ మెహతా బోర్డు సమావేశానంతరం వెల్లడించారు.

మైత్రి ఖాయపడటమన్నది ఇంకా కృషికార్ నాయకుడు లచ్చన్నగారి ఆమోదంమీద ఆధారపడి ఉన్నదనీ, రంగాగారివంటి ఇతర కె. ఎల్. పి. నాయకులూ, ప్రజాపార్టీ నాయకుడు విశ్వనాథంగారూ ఈ అంశాలకు సుముఖంగానే ఉన్నారనీ మెహతా సూచించారు.

అందను, డిశంబరు 17: పైనాలో గూఢచారులుగా వున్న నేరానికి 11 మంది అమెరికన్ వైమానికులకు శిక్ష విధించటం తమ అంతరంగిక వ్యవహారమని పైనా ప్రధాని చౌ-ఎన్-లై ఇవాళ సమితి కార్యదర్శికి జవాబిచ్చారు.

ఆంధ్రలో ఏర్పడే కొత్తఅసెంబ్లీ జీవితకాలం ఐదేళ్లు

—రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

కర్నూలు, డిసెంబరు 17: ఆంధ్రలో ఎన్నికల ఫలితంగా వున ర్నిర్మింపబడే రాష్ట్ర శాసనసభ జీవితం, తొలి సమావేశ తేదీల గాయతు అయిదేళ్లు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఇప్పుడు జరుగుతూ ఉండటంవల్ల, ఇకముందు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభా ఎన్నికలు ఒకేసారి జరగటమంటూ ఉండదు.

విజయవాడ ఒప్పందానికి కె. యల్. పి. ఆమోదం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, డిసెంబరు 17: ప్రజాస్వామ్య పక్షాలు సమష్టిగా ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇంతవరకు చేసుకున్న ఒడంబడిక ప్రాతిపదికను ఆంధ్ర కృషిక్ లోక్ పార్టీ సర్వసభ్య సమావేశంవారు ఇవాళ ఆమోదించారు.

ఈ ఐక్యసంఘటనలో ప్రజా సోషలిస్టుపక్షంకూడా చేరేట్టు యత్నించాలనీ అప్పుడే ఈ ఐక్యత సమగ్రంగానూ, ప్రయోజనకరంగానూ, పరిణమించగలదనికూడా సమావేశం వారు తీర్మానించారు. స్వతంత్రులు ప్రజాసోషలిస్టులు ఈ ఐక్య సంఘటనలో చేరాలని ఆహ్వానించబడాలని కోరారు.

గౌతుఉచ్చన్నగారు తీర్మానంపై పత్రికలవారితో మాట్లాడుతూ ఇంతవరకు తాము చేసుకున్న ఒప్పందాల కనుభంగం లేకుండా ఈ తీర్మానం చేయబడినదన్నారు. ఇదివరకు చేసుకున్న ఒప్పందం ప్రకారం విశాఖపట్నం జిల్లాలో ప్రజాసోషలిస్టు పక్షానికి 9 స్థానాలు, కృషిక్ లోక్ పక్షానికి 10, స్వతంత్రులనికి ఒక స్థానం ఇవ్వాలని నిశ్చయం చేసుకున్నామన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో కృషిక్ లోక్ పక్షం 15 స్థానాలు, ప్ర. సో. పక్షం 5 స్థానాలు పోటీచేయాలనే నిశ్చయం రాయబారాలలో ఉన్నది అన్నారు.

ప్రజాస్వామ్య పక్షాలలో రాయబారాలను కొనసాగించడానికీ, ప్ర. సో. వారినీ ఇందులోకి రప్పించడానికీ రాయబారాలు సాగించవలసినదిగా రంగాగారికి పక్షవారు అధికారం ఇచ్చారు. రంగాగారికి వారి ఎన్నికల ఉపసంఘంవారు సలహా ఇస్తారు.

పర్వేపల్లిమంచి గోపాలరెడ్డిగారిపోటీ

నెల్లూరు, డిసెంబరు 17: నెల్లూరు జిల్లా పర్వేపలి నియోజకవర్గంలో చాలామంది ఓటర్లఅభీష్టాన్ననుసరించి కాంగ్రెసు పక్షాన ఆంధ్ర శాసనసభకు తాము పోటీ చేయ నిశ్చయించామని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు బెజవాడ గోపాల రెడ్డిగారు ఇవాళ ఆంధ్రపత్రిక విలేఖరికి తెలియచేశారు. ప్రజాస్వామ్యపక్షాల సహకార సాఫల్యాన్ని గూర్చి ఆంధ్రపత్రిక సంపాదకీయాన్ని వారు ప్రశంసిస్తూ అందుకు తమ సంతోషాన్ని వెల్లడించారు.

ఇవాళ ఉదయం వారు విజయవాడ తలపెట్టుకున్న కార్యక్రమాన్ని రాత్రికి వాయిదా వేసుకున్నారు. ఈ ఉదయం పార్టీ మెట్ల అభిప్రాయ గమనపనివారు 1200 మంది తమకు పని పోయినదనీ పని చూపించవలసినదనీ, గమనలు చూపిస్తున్నవి గమన తెరిపించి పని కల్పించవలసినదనీ సూచించారు. ఇందునిమిత్తం గోపాలరెడ్డిగారు దండు మూడి దశరథరామయ్యగారు కలెక్టరుగారివద్దకువెళ్లి తెలియచెప్పారు. వారు సానుభూతితో ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామన్నారు. (స్వ. వి.)

ప్రజాసోషలిస్టు పక్షానికి 10, కృషిక్ లోక్ పక్షానికి 10, స్వతంత్రులనికి ఒక స్థానం ఇవ్వాలని నిశ్చయం చేసుకున్నామన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో కృషిక్ లోక్ పక్షం 15 స్థానాలు, ప్ర. సో. పక్షం 5 స్థానాలు పోటీచేయాలనే నిశ్చయం రాయబారాలలో ఉన్నది అన్నారు.

ప్రజాస్వామ్య పక్షాలలో రాయబారాలను కొనసాగించడానికీ, ప్ర. సో. వారినీ ఇందులోకి రప్పించడానికీ రాయబారాలు సాగించవలసినదిగా రంగాగారికి పక్షవారు అధికారం ఇచ్చారు. రంగాగారికి వారి ఎన్నికల ఉపసంఘంవారు సలహా ఇస్తారు.

ఉప్పు పరిశ్రమ అభివృద్ధి

ఆంధ్రలో ప్రత్యేక సలహా సంస్థ

కర్నూలు, డిశంబరు 17: భారత ప్రభుత్వం వారి నిర్ణయానుసారం ఆంధ్రలో ప్రాంతీయ సలహాసంస్థలాఖ ఒకటి నెలకొల్పబడుతుంది. ఆంధ్రలో పరిశోధనాకేంద్రాల, సమూహ ఉప్పు కేంద్రాల స్థాపన, ఉప్పుఫ్యాక్టరీల స్థాపన, నిర్వహణ, విస్తరణ, వివిధ రకాల ఉప్పును వర్గీకరించుట, ఉప్పును తయారుచేసేవారు సహకార, సమిష్టికృషి సాగించడం, ఉప్పుపరిశ్రమలోని కార్మికుల సంక్షేమం, మున్నగు అంశాలపై యీ సంస్థ కేంద్ర సంస్థకు తగు సిఫార్సులు చేసుంది.

ఈ ప్రాంతీయసంస్థకు ఉప్పుకమిషనరు అధ్యక్షులుగావుంటారు. వీరుగాక, ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులకరు, కార్మికులతరఫున కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నామినేటుచేసే ప్రతినిధులిద్దరు, ఉత్పత్తిదారుల ప్రతినిధులిద్దరు, భారతప్రభుత్వం నామినేటుచేసే ఇద్దరు అనధికారులు, సభ్యులుగా వుంటారు.

కేంద్రసంస్థకు ఉత్పత్తిశాఖ సహాయ కార్యదర్శి అధ్యక్షులుగా వుంటారు. ఉప్పు తయారుకాబడే రాష్ట్రాలనుంచి ఇద్దరు ప్రతినిధులు, ఉత్పత్తిదారుల తరఫున ఇద్దరు, కార్మికులతరఫున ఒకరు, ఆర్థికశాఖ, సహజసంపదలశాఖ ప్రతినిధులిద్దరు, ఉత్పత్తిశాఖ ఉపకార్యదర్శి, భారతప్రభుత్వం నియమించే ఇద్దరు అనధికారులు సభ్యులుగా వుంటారు. ఉప్పుకమిషనరు కార్యదర్శి సభ్యుడుగా వుంటారు.

ఉప్పుపన్ను వినియోగంగూర్చి భారతప్రభుత్వానికి యీ కేంద్రసంస్థ సలహానిస్తుంది. స్వ. వి.

తీక్షలోవున్న 500 మంది హౌరా పోలీసుల అరెస్టు

కలకత్తా, డిసెంబరు 17: హౌరా పోలీసు నిరాహారదీక్ష పూని సమ్మె చేస్తున్న హౌరాజిల్లా పోలీసులు వందలమందిని నిన్నరాత్రి 12 గంటల తరువాత జిల్లా పోలీసు అధికారులు అరెస్టు చేశారు. శివపూర్‌కు చెందిన పాయుధపోలీసు దళం ఒకటే ఇందులో తీసుకురాబడింది.

ఈఅరెస్టులకు కారణం నేటి ఉదయం జరిగిన ఒక సంఘటన. పోలీసుల సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఒక పోలీసు హౌరా రైల్వేస్టేషన్‌లో పంచిపెడుతూ ఉండగా ఒక ఇన్‌స్పెక్టరు ఆ పోలీసును కొట్టాడు. అందుపై నిరాకరదీక్ష పూనిన వందలాది పోలీసులు ఆఇన్‌స్పెక్టరును చుట్టుముట్టారు. అంతలో జిల్లా మేజస్ట్రేటు అక్కడికివెళ్లి, ఆ ఇన్‌స్పెక్టరును గుంపులనుంచి విడిపించి తీసుకు వెళ్లాడు. ఇన్‌స్పెక్టరువద్ద కనుపుమీద దెబ్బతిన్న ఆపోలీసువద్ద వాంగ్మూలాలు తీసుకోబడ్డాయి. న్యాయం జరిగేటట్లు చూస్తానని మేజస్ట్రేటు హామీ ఇచ్చాడు.

నిరాకరదీక్ష ప్రారంభమై నేటికి ఆరుగురోజులు. సుమారు పయ్యెనుందికి ఉపవాసిస్తున్నారు. నీరసంవల్ల వీళ్లంతా చలవలేక కుంటూ నడిచి ఉన్నారు. పోలీసు భారకాంసులనీ వీళ్లంతా నిండి అప్పగ్రులకలే ఉన్నాయి. ఎగ్గులు మందస్తే కాలాయింది తీసుకోవటం లేదట. సృహలేనివారికి ఇంజెక్షనులు ఇవ్వబడుతున్నాయి. ప్రమాదస్థితిలో ఉన్నవారు కనిపిస్తే అస్పత్రికి పంపబడుతున్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు విడుదలచేసిన ప్రకటనలో సమ్మెతిరుగుముఖం పట్టిందని పేర్కొంది.

డా॥ కట్జూ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 17: కలకత్తా పోలీసు నిరాహార దీక్ష సందర్భంలో 400 మంది పోలీసులు కస్టడీలోకి తీసుకోబడినట్లు హోంమంత్రి డా॥ కట్జూ నేడు లోక్ సభలో తెలియజేశారు.

ఈనాల్గువందలమందిని పశ్చిమ బెంగాలు

(5 వ పేజీ చూడుడు)

నియోజక స్థానాల నిర్ణయ సంఘ చట్టం

లోక్‌సభలో సవరణ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిశంబరు 16: 1952-వ సంవత్సరపు నియోజక స్థానాల నిర్ణయ సంఘం చట్టాన్ని సవరించటానికి ఇవ్వాళ లోక్ సభలో ఒక బిల్లు ప్రతిపాదించబడింది.

కొన్ని రాష్ట్రాలలో షెడ్యూల్డు జాతులు, తెగలకు నియోజకస్థానాలను నిర్ణయిస్తూ జారీఅయిన నికరపు ఉత్తరువులలో కనిపించే లోపాలను సరిచేసే అధికారం ఈ బిల్లు ద్వారా సంఘానికి ఇవ్వ నుద్దేశించబడింది.

హైదరాబాదు, డిశం 17: ఇవ్వాళ ఉస్మానియా ఆసుపత్రిలో హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావుకు శస్త్రచికిత్స చేశారు. వారు 15 రోజులు ఆసుపత్రిలో ఉంటారు.

పశ్చిమ జర్మనీపై లండన్ పారిస్ ఒప్పందాలు

ఆమోదిస్తే 1944 నాటి తమ ఒప్పందం రద్దవుతుందని ప్రాన్సుకు రష్యా హెచ్చరిక

మాస్కో, డిశంబరు 16: పారిస్ ఒప్పందాలను (అంటే పశ్చిమ రాజ్యాలన్నీ కలిసిచేసుకున్న ఒప్పందాలు) గనుక ఆమోదించి, పశ్చిమ జర్మనీ పునరాయుధీకరణానికి ఫ్రాన్సు ఆమోదించే పక్షంలో 1944 లో చేసుకున్న ఫ్రాంక్-రష్యన్ ఒప్పందాన్ని తాను రద్దుచేసి వేస్తానని రష్యా ప్రభుత్వం నేడు ఫ్రెంచి ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది.

ఇట్టి అర్థంతోకూడిన ఉత్తరాన్ని ఒకదాన్ని రష్యా నేడు మాస్కోలో వున్న ఫ్రెంచి రాయబారి బాయార్ జోర్కోకు అందజేసింది. ఈ ఉత్తరాన్ని సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవే స్వయంగా ఈయనకు అందజేశారు. ఇక ఈరద్దు జరిగితే, అందులో అయిదు అన్ని బాధ్యతలను, ఫ్రాన్సు, ఫ్రెంచి ప్రభుత్వము భరించవలసి వుంటుంది అని ఈ ఉత్తరంలో హెచ్చరించబడి వుంది.

ఈఫ్రాంక్-రష్యన్ ఒప్పందాన్ని 1944లో యీరెండు దేశాలు కుదుర్చుకున్నాయి. ఇది కి అంశాల ఒప్పందం. అప్పుడు ఫ్రెంచి విదేశాంగ మంత్రిగా వున్న లిడా, సోవియట్ విదేశ మంత్రిగావున్న మాలటోవ్ మీద సంతకాలు చేశారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి ఆ రెండు దేశాల్లో ఏదేశంగాని జర్మనీతో ప్రత్యేకంగా సంతకాలు అవ్వ జరగకూడదు. ఈరెండు రాజ్యాలు ఆంక్షలేరిందకుండా యుద్ధ విరమణాదికాలు ఏర్పాటు చేసుకోరాదు. శాంతి పథకాలు చేసుకోరాదు. ఈపనులేమీ హిట్లర్‌తో గాని, సరియేయితర జర్మన్ ప్రభుత్వంతో గాని చేసుకోరాదు. జర్మన్ విజయీమను రెచ్చగొట్టే ఏ అధికార వర్గంతోగాని ఇట్టి సంధులు చేసుకోడంతెగదు అని ఈఒప్పందంలో యీ రెండు రాజ్యాలు ప్రామాణికమన్నాయి.

ఈసంధిలో ఇంకో అంశంగూడా వుంది. దాన్ని అనుసరించి జర్మనీవల్ల ఏర్పడే ఎట్టి ఉపద్రవాన్నిగాని, యీ రెండు దేశాలు కలిసి సమిష్టిగా ఎదుర్కొనడానికినిశ్చయించుకున్నాయి. అంతేగాక ఇందులో ఏఒక్క దేశం మీద జర్మనీ ఎత్తివచ్చినా, దాన్ని అయిరోపా దేశం నిరోధించడానికి ప్రయత్నం చెయ్యాలి.

ఈసంధిలో నే యీరెండు దేశాలు ఇందులో ఏ ఒక్క దేశానికి వ్యతిరేకంగా ఏర్పడే పైనికి మండలాల్లో గాని, కూటములలో గాని, ఒప్పందాల్లోగాని చేరమని పరస్పరం వాగ్దానాలు చేసుకున్నాయి.

సోవియట్ రష్యా చేసిన ఈ హెచ్చరిక పై తామేమీ వ్యాఖ్యానం చేయరని ఈ రాత్రి ఫ్రెంచి విదేశాంగ కార్యాలయ పెద్ద ఒకరన్నారు.

పారిస్ ఒప్పందాలను ఆమోదించే

(5 వ పేజీ చూడుడు)

సురవర్ధికి పాకిస్తాన్ ఉపప్రధాని పదవి?

తూర్పుబెంగాలులో ప్రజాస్వామ్యాన్ని ఏర్పరిస్తే అంగీకరిస్తానని షరతు

కరాచీ, డిశంబరు 17: అవామీలీగ నాయకుడు హెచ్. ఎస్. ఎస్. సురవర్దికి పాకిస్తాన్ ఉపప్రధాని పదవి, విదేశాంగమంత్రి పదవి కూడా ఇవ్వడానికి గవర్నరు జనరల్ గులాంమహమద్ సంసిద్ధత తెలిపినట్లు నేడిక్కడ తెలిసింది. కొన్ని వర్తులకు గవర్నరు జనరల్ అంగీకరిస్తే ఈ పదవులు స్వీకరించడానికి తాను సిద్ధమేనని సురవర్దీ గవర్నరు జనరల్‌కు చెప్పినట్లుకూడా తెలుస్తుంది.

ముఖ్యంగా తూర్పుబెంగాల్ లో తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం నెలకొల్పకుండా, తానుగాని, తన పార్టీలో ఎవరుగాని కేంద్రంలో చేరేది లేదని సురవర్దీ స్పష్టపరిచారు తన ఆత్మగౌరవం, పార్టీ ప్రతిష్ఠాజబ్బు తినకుండా, మంత్రిపదవికి కక్కుర్తిపడ్డారన్న మాట పడకుండా ఉండడానికే సురవర్దీ ఈ షరతులు విషయంలో పట్టుపట్టినట్టు భావించబడుతున్నది.

ఇప్పుడు కేంద్రంలో చేరే అవకాశం ఉన్న వారిపేర్లు మూడే ఉన్నాయి. సురవర్దీ, విదేశాలలో ఉన్న మౌలానాభిషానీ, మొన్న ప్రధాని మహమ్మదలీచేత విద్రోహి అనిపించుకున్న ఫజుల్ హక్. వీరిలో భిషానీ ఇప్పట్లో దేనికీ వాయకుడుయే కూచనలు లేవు. పోతే, ఇప్పుడు సురవర్దీ కనక గవర్నర్ జనరల్ కోరిక ప్రకారం కేంద్రంలో చేరితే తూర్పుబెంగాల్ అధిపత్యం ఫజుల్ హక్ కే వస్తుంది. మొత్తానికి దేశాన్ని పాలించేది దానికాధికారులన్న భావం తొలగించి, చీలికలు లేకుండా చేయడంకోసం సాధ్యమైంతవరకూ అందరికీ స్థానాలు ఇచ్చి ఆ కటకు రావడానికి గవర్నర్ జనరల్ ప్రస్తుతం కృషి చేస్తున్నట్లు భావించబడుతున్నది

పాక్ గవర్నర్ జనరల్‌తో హక్, సురవర్దిల చర్చలు

కరాచీ, డిశంబరు 16: అవామీ లీగ నాయకుడు హెచ్ ఎస్. సురవర్దీ, తూర్పుబెంగాల్ ముఖ్యమంత్రి ఫజుల్ హక్‌తో ఇవాళ పాకిస్తాన్ గవర్నర్ జనరల్ గులాంమహమద్ ను విడివిడిగా కలుసుకుని చూడాడివచ్చారు. ఇంతవరకూ సురవర్దీహక్‌లు కలుసుకోనే లేదు. పైగా ఫజుల్ హక్ హఠాత్తుగా కరాచీలో అవతరించడంతో ఇక్కడి రాజకీయవర్గాలవారు రకరకాల ఊహాగానాలు చెస్తున్నారు.

సురవర్దీ కేంద్ర మంత్రివర్గంలో ఉండడం ప్రధానికి ఇష్టంలేదనీ అందువల్లనే సురవర్దీకి పోటీగా ప్రధానిమహమదలీ ఫజుల్ హక్‌ను పిలిపించాడనీ, పిలిపించిన కలిసి లాలూచీఅవుతున్నారనీ జిన్నాఅవామీ లీగ్ వర్గాలవారు అంటున్నారు. ఫజుల్ హక్ కరాచీ వచ్చినట్లు పత్రికల్లో పడేవరకూ సురవర్దికి తెలియదట. తూర్పుబెంగాల్ లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకే ఫజుల్ హక్ వచ్చాడనీ, ఆ పని వారంరోజులలో సఫలమవుతుందని ఇక్కడి ఒక పత్రిక వ్రాసింది.

మొత్తానికి ఇవాళ గవర్నర్ జనరల్ తో వీళ్లిద్దరు విడివిడిగా జరిపిన చర్చలలో విశేషాలేమీట్లో బయటకురాలేదు.

సురవర్దీ గవర్నర్ జనరల్ తో మాట్లాడుతున్నపుడు పాక్ ప్రధానీ, ఇతర మంత్రులూ అక్కడేఉన్నారు. ఫజుల్ హక్ మాటాడినపుడు మాత్రం ఒక్క హోంమంత్రి ఇస్కందరమీర్జా మాత్రమే హాజరుగాఉన్నారు.

(పి. టి. ఐ.)

ఇప్పటి అర్థంతోకూడిన ఉత్తరాన్ని ఒకదాన్ని రష్యా నేడు మాస్కోలో వున్న ఫ్రెంచి రాయబారి బాయార్ జోర్కోకు అందజేసింది. ఈ ఉత్తరాన్ని సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవే స్వయంగా ఈయనకు అందజేశారు. ఇక ఈరద్దు జరిగితే, అందులో అయిదు అన్ని బాధ్యతలను, ఫ్రాన్సు, ఫ్రెంచి ప్రభుత్వము భరించవలసి వుంటుంది అని ఈ ఉత్తరంలో హెచ్చరించబడి వుంది.

ఈఫ్రాంక్-రష్యన్ ఒప్పందాన్ని 1944లో యీరెండు దేశాలు కుదుర్చుకున్నాయి. ఇది కి అంశాల ఒప్పందం. అప్పుడు ఫ్రెంచి విదేశాంగ మంత్రిగా వున్న లిడా, సోవియట్ విదేశ మంత్రిగావున్న మాలటోవ్ మీద సంతకాలు చేశారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి ఆ రెండు దేశాల్లో ఏదేశంగాని జర్మనీతో ప్రత్యేకంగా సంతకాలు అవ్వ జరగకూడదు. ఈరెండు రాజ్యాలు ఆంక్షలేరిందకుండా యుద్ధ విరమణాదికాలు ఏర్పాటు చేసుకోరాదు. శాంతి పథకాలు చేసుకోరాదు. ఈపనులేమీ హిట్లర్‌తో గాని, సరియేయితర జర్మన్ ప్రభుత్వంతో గాని చేసుకోరాదు. జర్మన్ విజయీమను రెచ్చగొట్టే ఏ అధికార వర్గంతోగాని ఇట్టి సంధులు చేసుకోడంతెగదు అని ఈఒప్పందంలో యీ రెండు రాజ్యాలు ప్రామాణికమన్నాయి.

ఈసంధిలో ఇంకో అంశంగూడా వుంది. దాన్ని అనుసరించి జర్మనీవల్ల ఏర్పడే ఎట్టి ఉపద్రవాన్నిగాని, యీ రెండు దేశాలు కలిసి సమిష్టిగా ఎదుర్కొనడానికినిశ్చయించుకున్నాయి. అంతేగాక ఇందులో ఏఒక్క దేశం మీద జర్మనీ ఎత్తివచ్చినా, దాన్ని అయిరోపా దేశం నిరోధించడానికి ప్రయత్నం చెయ్యాలి.

ఈసంధిలో నే యీరెండు దేశాలు ఇందులో ఏ ఒక్క దేశానికి వ్యతిరేకంగా ఏర్పడే పైనిక మండలాల్లో గాని, కూటములలో గాని, ఒప్పందాల్లోగాని చేరమని పరస్పరం వాగ్దానాలు చేసుకున్నాయి.

సోవియట్ రష్యా చేసిన ఈ హెచ్చరిక పై తామేమీ వ్యాఖ్యానం చేయరని ఈ రాత్రి ఫ్రెంచి విదేశాంగ కార్యాలయ పెద్ద ఒకరన్నారు.

పారిస్ ఒప్పందాలను ఆమోదించే

(5 వ పేజీ చూడుడు)

సరిహద్దు సంఘర్షణపై ఆంధ్ర ఒరిస్సా ఉద్యోగుల చర్చలధోరణి

విశాఖపట్నం, డిసెంబరు 16: ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దులలో ఆంధ్రులకు, కోయలకు తిరిగి సంఘర్షణలు జరుగకుండా నివారించే నిమిత్తం తీసుకోవాల్సిన చర్యలగురించి ఆంధ్ర-ఒరిస్సా ప్రభుత్వాల అధికారులమధ్య గత రాత్రి చర్చలు జరిగి వి.

ఆంధ్ర ప్రభుత్వం తరఫున పశుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ పి. కె. మోహన్, విశాఖ, శ్రీకాకుళంజిల్లా కలెక్టర్లు, డి. యస్. పి. లు పాల్గొన్నారు. ఒరిస్సా ప్రభుత్వం తరఫున పశుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ముఖర్జీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ బి. రాయ్. గంజాంజిల్లా మేజస్ట్రేటు. వున్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఇటీవలి సంఘర్షణసందర్భంలో విచారణలో వున్న ప్రాసిక్యూషన్లన్నీ ఉపసంహరించబడాలనీ, సరిహద్దులో ఆంధ్ర ఉపాధ్యాయులను, ఆంధ్ర సిబ్బందులను నియమించాలనీ ఆంధ్రులకు నిర్బంధంగా ఒరియా బోధించడం మానాలనీ, విద్వేష ప్రచారానికి తావులేకుండా పత్రికల సహకారం కోరాలనీ. ఆంధ్ర ప్రభుత్వ అధికారులు కోరినవి. ప్రాసిక్యూషన్లు ఎత్తివేయడానికి వీలులేదని, నేరం ఋజువైన వారి విషయంలో దాక్షిణ్యం చూపే విషయం ముందుగా చిత్తగించమనీ ఒరిస్సా అధికారులు సమాధానమిచ్చారనీ తెలుస్తున్నది. స్వ. వి.

ఇవి ఇప్పుడు వృధాకావు

1. కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ గారి
అమృతవల్లి కషాయ
పొంగువు, సాధారణ జలహీనత, వాతరోగము, కీళ్లనొప్పులు, గ్రుందులవాపు, చిడుము మొదలు చర్మసంబంధపు జబ్బులు, పెంపనే పొగాట్టే. రక్తానికి నూతనశక్తి నిస్తుంది. సీసా (8 ఔ.) 1 కి పెల రు. 2-4-0.

2. కవిరాజ్ ఎస్. ఎస్ సేన్ గారి
కస్తూరి-కల్ప రసాయన
గుండెకు బలాన్ని యిచ్చే గొప్ప ఔషధం. భయంకరమైన గుండె జబ్బులు (గుండె మూసుకోచుకొనుట, నాడిస్పందము మందగించుట) అనగా కిలా. పైహాయిడ్, ఆకస్మాత్తుగా కలిగిన ప్రమాదము వగైరాలకు అద్భుతముగా పనిచేయును. సీసా పెల రు. 1-8-0.

3. కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ గారి
ప్రసూతారిష్ట
గర్భిణులకు, ప్రసవానంతము కోలుకొనుచున్న తల్లులకు పుష్టి కల్గ సాటిలేని ఔషధం. సుఖప్రసవము. ప్రసవమైన తర్వాత త్వరితంగా ఆరోగ్యము కలిగించును. 4 ఔన్సుల సీసా రు. 1-8-0 8 ఔన్సుల సీసా రు. 2-12-0.

కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ & కంపెని, లిమిటెడ్.
18/1 & 19, లోయర్ ఛిట్‌పూర్ రోడ్డు, కలకత్తా-1.

జెస్తవారపుపేట విద్యార్థి సమె విరమణ

నెల్లూరు, డిసెం 14: జెస్తవారపుపేట పి. బి. యం. ప్రైమరి స్కూలు క్రైస్తవేతర విద్యార్థులు, డి. ఇ. ఓ గారి సలహాపై 12 వ తేదీన సమ్మె విరమించారు. 13 వ తేదీన విద్యార్థులు స్కూలుకు వెళ్లగా స్కూలు పరిస్థితులు సరిగా లేకందున 14 వ తేదీనుండి జనవరి 19 వ తేదీవరకు, క్రిస్టమస్ శెలవులకు స్కూలు మూసివేస్తున్నారని అధికారులు తెలియజేశారు.

విద్యార్థులు యోగోర్కెలపై సమ్మె చేశారో, ఆ కోర్కెలు పెరవేర్చవలసిందిగా స్కూలు అధికారులకు ఉత్తర్వు పంపుతున్నామని జిల్లా విద్యాధికారి మూనిలేఖరితో అన్నారు. స్వ. వి.

నీళ్లు, ఉలెన్ వస్త్రాలు, శాలువలు మంచి మరకలు మీద అమ్ముటకు ఏజంట్లు కావలెను. Bharat Knitting Works. Ludhiana.

అప్పులు రు 1,500/-ల వరకు స్వంత పూచీమీద లభించును. ఇంగ్లీషులో వ్రాయవలెను. Indian Union Finance Corporation, Western Extension, New Delhi-5.

కావలెను

మిల్లు కార్మికులకు ఏజెంట్లు కావలెను. కాంపెన్సు, వివరములు ఉచితం. Western Textiles, Ludhiana (20)

కావలెను

ప్రతిష్ఠగల కంపెనీకు ప్రాంచి రిప్రజెంటేటివుగా కావలెను. వెంకటు రు 100/-కమీషను సంపాదించండి. వరకులకు ఇంగ్లీషులో వ్రాయండి. All India Representation & Commercial Services, Hathras. U. P.

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టులో. దావా నెం. 5529/1954. వాది: ఎ. వాసు. ప్రతివాది: అబ్దుల్ సుబ్కూర్ సాహెబ్, వండ్లవ్యాపారం, సింధ్ర (via) నగరి, చిత్తూరు. 272-5-8 న లైటియు విచారణకు వస్తుంది 20-12-54 న 3-వ జడ్జి యెదుట 11 గంటలకు వాయిదావేయబడినది. ప్రతివాది హాజరు కావలసిన ఎస్పార్టీ రిక్తి యివ్వబడును. బి. దక్షిణామూర్తి, వాది అడ్వకేటు.

కావలెను

శ్రేష్ఠమైన మా తేయాకులను పరవమైన ధరలకు క్రయం పెట్టుటకు వలసినది. ఉత్పత్తిదారులు కావాలి. వర్కువివరములకు: The Bluehills Tea Company, Mettupalyam, (Nilgiris.)

ఆంధ్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్.

గురుకులాలు, పైస్కూలు వగైరాలను మెడిసిన్ డిపార్టుమెంటు సర్వీసుల లోనికి దీపాలు చేసికొనుటకై డిసెంబరు నెల 27, 28 తేదీలలో జరుగనున్న పోటీ పరీక్షలు 1-7-1954 తేదీన ఆంధ్ర రాష్ట్రములో ప్రకటింపబడిన కేంద్రములలో జరుపబడును. పై పరీక్షా ప్రవేశానికు సంబంధించిన ప్రవేశపత్రములు వారాంతా 1954 డిసెంబరు 20-వ తేదీన అభ్యర్థులకు జారీ చేయబడును.

మెండరు సోటీసు

కర్నూలులో గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిని, పందాల, ఫువాగానిపల్లె, మార్కాపురం, ఆదోనిలో యుండు గవర్నమెంటు స్త్రీ, శిశు, ఆసుపత్రులకున్ను ఆహారపదార్థములు, ఆసుపత్రులకు అవసరమగు ఇతర వస్తువులను 1-4-55 నుంచి 31-3-56 వరకు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు డూప్లికేటులో కావలయును. టెండరు 1955 సంవత్సరము జనవరి 8-వ తేదీ సోమవారము మధ్యాహ్నము 2 గంటల వరకు తీసికొనబడును.

గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి ఇతర వివరములకు, కర్నూలు జిల్లా మెడికల్ ఆఫీసరున్ను, ఇతర గవర్నమెంటు ఆసుపత్రులకు ఆయా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్లనున్ను వారి తెలిసికొనవచ్చును.

కె. రాజమన్నార్, డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, కర్నూలు. 12.12.54.

దక్షిణ రైల్వే నోటీసు

1-వ తరగతి వసతి రద్దు

1955 జనవరి 1-వ తేదీనుండి క్రింది రైలు బండ్లలో 1-వ తరగతి వసతి రద్దు చేయబడును.

1. మద్రాసు-బొంబాయి మెయిలు బండ్లు.
2. మద్రాసు-తిరుకేంద్రము సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ బండ్లు.

మద్రాసు రేసులు 1954-55 (S.I.T.C. రేసింగు బుక్కు ప్రకారము)

డిసెంబరు సమావేశం

శనివారము - 18-12-54 "మద్రాసు" కప్పు

ఆదివారము - 19-12-54 "శివగంగ" కప్పు

బుధవారం 22 డిశంబరు 1954.

రేడియో

ఆదివారం, డిసెంబరు 19

విజయవాడ

ఉ 6.55 ప్రాతఃకాలం 7 తెలుగు వా. 7-15 మద్రాసు (బి) వలె 7-30 (ఎ) వలె 8 ఆంగ్ల వా.

మ 1 మద్రాసు వలె 1-30 (ఎ) వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 4 బొమ్మరిల్లు.

సా 5.30 మహమ్మద్ ఖాసిం కౌరి సెట్ 6 గీతావళి పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి 6.15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం రుక్మిణీ కళ్యాణం (హరికథ) సి. బన్నీబాయ్ 7 తెలుగువా॥ 7-15హరికథ 2 వ భాగం 7-30 పండిట్ రవిశంకర్ సితార్ (స్టూ. రి) 8 నందుల శ్రీరామమూర్తి 8.30 భాగంటి గంగరాజు వయొలిన్ 9 ఆంగ్ల వా. 9-15 గీతావళి పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి 9-30 రవమయి 9-45 వాద్య సంగీతం (రి) పన్నాలాల్ ఘోష్-వేణువు, కుమార్ నరేంద్రనారాయణ్ వేణువు 10 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ 6.55 స్వాగతం 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళ వా. 7.30 ఉదయగానము (రి) 8 ఆంగ్ల వా. 8-15 టి. టి. సుందరరాజన్.

మ 1 ఎ. వి. ఆర్. వాద్య గోష్ఠి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2 తమిళ వా. 2-10 (రి) 2-30 తిరుచి వలె 3 వళని విజయలక్ష్మి (గా ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ వయొలిన్ తంజావూర్ నారాయణస్వామి పిళ్ళై (మృ) 4 (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా 5.30 క్రీడా సమాచారము 6-15 ప్రాంతీయ వా. 6-25 ఆర్. పట్టమ్మాళ్ బిగ 7-15 తమిళ వా. 7-30 సంధ్యాగానం (రి)7-45 ఎస్. ఎల్. గాన సరస్వతి 8-30 (బి) వలె 9 ఆంగ్ల వా 9-15 శ్రీరంగం కణ్ణన్ 9-45 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

ఉ 7 తెలుగు వా. 7-15 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి (రి) 7.30 పిల్లలకు (త) 8 (ఎ) వలె 8-15 కన్నడ వా తాటకి 8-30 సంకీర్తనం ఎం. ఎల్. వసంతకుమారి 8-45 మలయాళ వాటిక.

మ 1 (ఎ) వలె 1-30 ఆంగ్ల వా. 1-40 (రి) 1-50 తెలుగు వా. 2 వేణువు 2-15 ఆటవిడుపు (ఎ) వలె 4 లలిత గానము (రి) లీల, భగవతి, రాజేశ్వరరావు, విజయరావు బృందం, కోమల రామారావు గంగాధరన్ 4-30 (ఎ) వలె.

సా॥ 5-30 (ఎ) వలె 6-15 ప్రాంతీయ వా॥ 6-25 లలితగీతం పరోజని (మంచిమనసు రచన ఆంధ్ర) 6-30 గ్రామసీమ కార్యక్రమం 7 తెలుగు వార్తలు 7-30 (ఎ) వలె 7-45 తపాల్ పెట్టె (త) 8 (ఎ) 8-30 టి. ఎస్. వీరరాఘవన్ వయొలిన్ 9 (ఎ) వలె 9-15 పురోభివృద్ధి (ఆంగ్ల ప్రసంగం) శ్రీ శ్రీప్రకాశ (మద్రాసు గవర్నరు) 9-30 రసమయ దక్షిణదేశ భాషలు ప్రాకృత ప్రభావము (ప్రసంగం) సి. వి. రామానుజస్వామి 9-45 త్యాగరాజ అపురూప కీర్తనలు (రి) 9 పసంతా రాఘవేంద్ర 10 శ్రోతలు కోరిన పాటలు (రి) 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగు వా॥ 7-15 ఎస్. పి. వసంతకోకిల 7-30 గీతావళి జి. కృష్ణమూర్తి 7-45 గీత్ 8 ఆంగ్లము వా॥ 8-15 హిందీ వా॥ 8-30 ఖయాల్ 8-45 గీత్ ఘజల్ 9 ఆకాశవాణి 9-45 బాలజగోదం.

మ॥ 12-30 తుమ్రీ గీత్ తరీ (రి) 12-50 మరాటీలో వా॥ 1 ఖయాల్ 1-30 శాస్త్రీయ సంగీతంనుండి జానపద సంగీతం వరకూ (రి) 1-50 తెలుగు వార్తలు.

సా॥ 5-30 ఖయాల్ 5-45 గీత్ 6 మరాటీలో కార్యక్రమం 6 30 భజన్ (రి) 6.40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి 7 తెలుగు వా॥ 7-15 గ్రామసీమ సారాజీ కాళిబృంద్ర ప్రణాళిక శిక్షణ (ప్రసంగం) 7-45 కన్నడమున వా॥ 8 పుస్తక సమీక్ష చెల్లంకొండ రాఘవరావు 8-15 టి. ఎ. విశ్వనాథన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఉర్దూలో వా॥ 9-30 రసమయ (మద్రాసునుండి రిలే) 9-45 వాద్యసుధ (రి) 10 టి. వి. విశ్వనాథన్ 10-30 ప్రసారసమాప్తి.

భట్టిప్రోలు పంచాయితీ బోర్డు

భట్టిప్రోలు, డిశం 15: ఈ గ్రామ పంచాయితీబోర్డు ఉపాధ్యక్ష పదవికి 11 వ తేదీన బూర్లె సత్యనారాయణ మూర్తిగారు ఒక్క ఓటు మెజారిటీతో గెలిచారు. వీరితో పోటీచేసినవారు తమ్మన నాగభూషణరావుగారు.

లోగడ ఉపాధ్యక్షులుగా ఉన్న శ్రీ డొక్క ఆదెయ్యగారు మృతి చెందిన కారణంగా ఎన్నిక జరుపబడింది.

కావలెను

కృష్ణాజిల్లా కూచిపూడిలో 'ఆంధ్ర పత్రిక', 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక', 'భారతి'లను తమ స్వంత బాధ్యతపైన విక్రయించుటకు న్యూస్ బండరు కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక

క్రీడారంగం

ఆసియా టేబుల్ టెన్నిస్

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్సుకు భారతీయులు

సింగపూర్, డిసెంబర్ 15: నేడిక్కడ ఆసియా టేబుల్ టెన్నిస్ స్థానికతి పోటీలలో, భారత ప్రతినిధులయిన యతీన్ వ్యాస్, మిస్ మీనా పరందేలు మిక్స్‌డ్ డబుల్స్ సెమి ఫైనల్సులో హాంకాంగ్ ప్రతినిధులయిన కౌ వా ఘ్ లీ, కాచ్ ఫాంగ్ లను ఓడించారు. వాళ్లు క్వార్టర్ ఫైనల్సులో మలయా ప్రతినిధులను ఓడించారు.

పురుషుల డబుల్స్ సెమి ఫైనల్సులో వ్యాస్, సుందరరాజాలు పిట్మాన్ ప్రతినిధులయిన న్గూయెన్ కింబాంగ్, పూన్ కింగ్ హోలేచేతి ఓడించబడ్డారు.

స్త్రీల సింగిల్స్ సెమి ఫైనల్సులో దక్షిణ కొరియా ప్రతినిధి మిస్ హాన్ యోంగ్ జా మిస్ మీనా పరందేను ఓడించింది.

అంతర్జాతీయ డేవిస్ కప్ టెన్నిస్

బ్రిస్బేన్, డిసెంబర్ 16: నేడిక్కడ ప్రారంభమయిన అంతర్జాతీయ డేవిస్ కప్ టెన్నిస్ ఇంటర్-జోన్ ఫైనల్సులో అమెరికా రెండు పోటీలలో గెలిచి పైచేయి అయింది. స్వీడన్ ఒకటి కూడా గెలవలేదు.

ట్రాబర్ట్ చేండ్లర్‌పన్‌ను (6-4 6-3 6-4.) పైక్కాస్ బెర్గానిన్‌నూ (5-7, 6-2, 6-4, 5-7, 6-2) ఓడించారు.

ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ క్రికెట్

154 పరుగులకే ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ సమాప్తి

పర్త్, డిసెంబరు 17. ఆస్ట్రేలియాకు ఇంగ్లాండుకూ నేడిక్కడ ప్రారంభమైన రెండవ టెస్టు మ్యాచిలో ఇంగ్లాండు 154 పరుగులకే మొదటి ఇన్నింగ్సు వికెట్లన్నీ నష్టపోయి బయటకు వడిచింది.

సాయంకాలం ఆట ముగిసే సరికి ఆస్ట్రేలియా ఒక వికెటు నష్టానికి 18 పరుగులు చేసింది. (రాయిటర్)

ఆంధ్రరాష్ట్ర క్రికెట్ జట్టు

కర్నూలు, డిశంబరు 17: ఆంధ్ర రాష్ట్రానికి క్రికెట్ జట్టు ఏర్పాటు చేసే నిమిత్తం ఎల్లుండి సంకటగిరిలో జరుగనున్న పరీక్షలకు కర్నూలు క్రికెట్ క్లబ్ జె. రామమూర్తి, జి. రాధ, కె. వి. శేషగిరిరావు గార్లను నామినేట్ చేసినట్టు నిర్ణయించింది.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 17:

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్టుబాస్కు సీల్సుటాప్సుతో సహా రు. 58.6-0

పెట్లాబంగారం తులం రు. 89.0-0

నూనె బంగారు రు. 87-10-0

సిమెంటెండ్ తులం100కి రెడి రు. 156-4-0

చిల్లర ధర రు. 1-10-6

వేరుశనగ

(581 పౌ॥ 1-కి ఎక్సుకోస్టు గిడ్డంగులు మెషిన్-సీల్సుటాప్సుతో సహా) రు. 108-0-0

వేరుశనగనూనె ఎక్సు మిల్లర్ బిలో 8% (500పౌ.) రెడి చిల్లరధర రు. 217-0-0

టెంకాయనూనె (37½ పౌనులు)

అంబుమార్కు రు. 29-12-1

ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా 29-12-9

రాజా రు. 29-4-9

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ) రు. 175-0-0

పందదార

క్యూబాన్ (100 పౌ॥) 87-0.9

క్యూబాన్ (250 పౌ॥) 90-8-9

జపాన్ (66 పౌ॥) 24-8-9

న్యూయార్క్ దూది

మార్చి వాయిదాధరలు

న్యూయార్క్, డిసెంబరు 16. న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడి విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభధర 84.55.

నేటి ముగింపు ధర 84.64.

బొంబాయిమార్కెట్

బొంబాయి, డిసెంబరు 17: ఇవాళ బొంబాయి వెండి బంగారు మార్కెట్

వెండి (100 తు.) 153-8-0

బంగారం (1 తు.) 87-4-0

పౌనరీస్ 57-8-0

కలకత్తా ధరలు: రు. 153-7-0, 88-0-0, 58-4-0.

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(బాత్తూరి పిత్తయ్య కోటు)

హైద్రాబాద్, డిశంబరు 17:

పసుపుపల్లా	175-238
పెసలు	21-8-0-23-0-0
కందులు	25-0-0-28-4-0
మినుములు	28-2-0-30-8-0
ఉలవలు	19-0-0-20-0-0
ఛంకలు	
కందిపప్పు పెద్దది	37-38
కందిపప్పు చిన్నది	32-33
పెసరపప్పు	33-0-0-35-0-0
వేరుశనగపప్పు	32-0-0-36-0-0
మినప పప్పు	45-0-0-47-0-0
ఆముదాలు	
తెలంగాణము	75-0-0-135-0-0

మద్రాసు వార్తలు

అప్పరాయకవి వర్ధంతి

పర్ త్యాగరాయ కళాశాల ఆంధ్ర విద్యావనితి అధ్యక్షుడు గురజాడ అప్పారావుగారి వర్ధంతి 14 వ తేదీన డా॥ గిడుగు సీతాపతిగారి అధ్యక్షతన కళాశాలలో జరిగింది. నిడుదవోలు వెంకటరావు, పాలకుమ్మి పద్మరాజు గారలు అప్పారావుగారి ప్రాభవాన్ని గూర్చి ప్రసంగించారు. పదోయ కార్యదర్శి అభివందనాలతో సభ ముగిసింది.

రస్తాగూర్చి హెచ్చరిక

మద్రాసు కలంతా రస్తాపై 48 వ మైలువద్ద పడిన గండి పూడ్చబడినదనీ అయినా జాగరూకత్వంచేత రాత్రిపూట జాగ్రత్తగా కారులు నడుపుకోవాలని మద్రాసు మోటారు సంఘనాయకులు తెలుపుతున్నారు. జేసిబ్రిడ్జి రైల్వేస్టేషను దగ్గిర రస్తా మరమ్మత్తులో ఉన్నదనీ, పెరంబూరు బారక్సునుంచి వెళ్ళాలని కూడా తెలుపుతున్నారు.

ఉపాధ్యాయుల సాంస్కృతిక యాత్ర

డిశంబరు 19 వ తేదీనుంచి జనవరి 10 వ తేదీవరకు మద్రాసు హిందూ థియాలజికల్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టరు శ్రీ బాలకృష్ణజోషీగారి అధ్యక్షతన 40 మంది ఉపాధ్యాయులు ఉత్తర భారతదేశానికి సాంస్కృతిక యాత్ర చేస్తున్నారు. వీరు బొంబాయి, ఆగ్రా, మథుర, ఢిల్లీ, హరిద్వారం, హృషీకేశం, కాశీ, గయ, ప్రయాగ, కలకత్తా దూస్తారు. అద్భుతచుట విద్యార్థులకు, విద్యావేత్తలను వారు పరిచయం చేసుకుంటారు. 27 వ తేదీన ఢిల్లీలో రాష్ట్రపతి దర్శన చేసుకుంటారు. మద్రాసు విద్యాశాఖ డైరెక్టరు ఎస్. జి. సుందరవడివేలుగారు 19 వ తేదీ వీరికి ఇచ్చే వీడ్కోలులో పాల్గొంటారు. ఈ బృందం 19 వ బొంబాయి మెయిలో బయలు దేరుతున్నారు.

మద్రాసులో ప్రజారోగ్యం

మద్రాసు నగరంలో డిసెంబరు 4 తో అంతమైనవారంలో 81 నుండికి మసూచి తగిలి ఆరుగురు మరణించారు.

కార్పొరేషను బ్యాండు

మద్రాసు కార్పొరేషను బ్యాండు మేళం డిసెంబరు 19 వ తేదీన తేనాంపేట ప్రభుత్వభవనంలో సాయంత్రం 4-6 గం.ల మధ్య, 22 వరాపురం కాటితో పులోసు 23 వ నుంగంబాక్కం వ్యాపారస్థుల దినోత్సవ పార్కు దగ్గర 24వ సెంట్ జార్జ్ కోటగా మారిన పాలోసు 25 వ త్యాగరాయ నగరం పాండ్రగల్లు పార్కులోసు సాయంత్రం 5-7 గం.ల మధ్య కర్నాటక సంగీత కచేరీ చేస్తారు.

మౌనస్వాముల ఆరాధన

శ్రీ మౌనస్వాములవారి ఆరాధన డిసెంబరు 28 వ తేదీన కుర్తాళములో శ్రీ వారు స్థాపించిన మఠములో జరుగనున్నది. శ్రీ సిద్ధేశ్వర పీఠాధిపతులు శ్రీ త్రివిక్రమ రామానంద భారతీ స్వాములవారు తెలుపుచున్నారు.

త్యాగరాజస్వామి ఆరాధన

శ్రీ మేకా రామచంద్ర అప్పారావుగారు త్యాగరాజస్వామి చిత్రపటాన్ని త్యాగరాజ నగరంలో తమ గృహంలో మంగళవారం విద్యుక్త మనుష్ఠాన సహకారి ఆరాధనోత్సవాన్ని జరిపించారు. శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు, కొత్తమంగళం శ్రీనివాసన్ మున్నగు విద్వాంసులు గానం చేశారు.

ఉపనిషత్ ప్రసంగం

ఉత్తర కాశీమఠానికి చెందిన చిన్మయానంద స్వాములవారు తైత్తిరీయోపనిషత్తు నూర్చి మండలం రోజులు ఉపన్యాసాలు జరపడానికి త్యాగరాయ నగరం దేవాలయాల సమీపంలో ప్రత్యేక పందిరిలో నిన్న ఉపక్రమించారు. ఎస్. వరదాచారిగారు ఈ ఉపన్యాసాల ప్రాధాన్యాన్ని గూర్చి చెప్పారు. డా॥ తాడేపల్లి శంకరశాస్త్రిగారు స్వాగతమిచ్చారు. పీఠం పతాక ఆవిష్కరణ, భజనలు, మంత్రపఠనం జరిగినవి.

డా॥ పట్టాభిగారికి విందు

మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు మధ్యప్రదేశ్ గవర్నరు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి నిన్న గిండీ రాజభవనంలో తేనీటి విందు చేశారు.

ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరు

ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరు దివ్న పాటి పద్మనాభ రెడ్డిగారు నిన్నను ఢిల్లీనుంచి విమానంలో మద్రాసు వచ్చారు. జనవరి 8 వ తేదీన ఢిల్లీలో వివిధ విశ్వకళా పరిషత్ ఉపాధ్యక్షుల మధ్యనిజ విద్యాసంఘాల అధ్యక్షుల సమావేశం జరుగగలదన్నారు. మూడేళ్లి కళాశాల కోర్సు గూర్చి పథకాలు దర్శించగలరన్నారు.

రాజమండ్రి, డిసెంబరు 16: దవళేశ్వరం, రాజమండ్రి నగరాలనుంచి 350 సైకిళ్లమీద పార్టీ కెంపాలు తగిలించుకొని బూరుగుపూడి నిర్యోజకవర్గ గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీవారు ప్రదర్శనాన్ని జరిపారు. (స్వ. వి.)

మిర్చి	85-0-0-150-0-0
పసుపులు	
ధనియాలు	6-8 0-8-0-0
ఆవాలు	
ఉర్రగడలు	11-0-0-18-8-0
శనగలు	48-0-0-50-8-0

ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

మొదటి ఎమ్. బి. బి. ఎస్. పరీక్ష

వాల్తేరు, డిసెంబరు 15: ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు 1954 నవంబరు-డిసెంబరు మాసాలలో జరిపిన మొదటి సంవత్సరం ఎమ్. బి. బి. ఎస్. పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల రిజిస్టర్ నెంబర్లు:

పార్టు 1-అర్గానిక్, ఫిజికల్ కెమిస్ట్రీ

9 15 16 17 18 19 23 25 34 38 39 40 41 44 46 48 49 52 54 59 60 102 103 105 106 107 108 109 110 114 117 121 123 124 125 126 127 130 131 134 135 136 139 141 142 144 145 148 149 158 159 160 163 169 170 176 178 182 183 185 189.

6 11 12 14 24 28 29 31 35 36 37 42 43 47 50 53 56 57 61 62 111 113 115 116 118 119 132 137 138 140 143 146 150 152 154 155 156 157 162 164 165 168 171 172 173 174 175 177 179 181 187 188

నెంబర్ల ఫలితాలు తిర్వాతి ప్రకటించబడతాయి.

పార్టు-2

మొదటి తరగతి: ఎవరూ లేరు.

రెండవ తరగతి: 65 69 70 71 74 77 79 82 83 85 86 87 89 93 97 98 99 101 198 200 203 206 207 210 211 212 214 215 218 219 220 221 226 227 228.

అనాటామీలో నెగ్గినవారు

68 73 81 92 95 195.

ఫిజియాలజీలో నెగ్గినవారు

66 75 76 78 80 91 193 194 199 205 208 216 217 222 231 232.

చేనేత సహకార సంఘ ఎన్నికలు

ఖమ్మంలో కమ్యూనిస్టులకు ఘోర పరాజయం

ఖమ్మం పెట్టు, డిశంబరు 14: ఖమ్మం పెట్టు చేనేత సహకార సంఘానికి ఎన్నికలు జరిగిన అనంతరం స్వతంత్ర అభ్యర్థి వసం సూర్యనారాయణగారు అత్యధిక మెజారిటీతో అధ్యక్షుడుగా నికి ఎన్నికైనారు. లోగడ ఈ సంఘం సంపూర్ణంగా కమ్యూనిస్టుల ఆధిపత్యంలో ఉంటూవుండేదన్న విషయం గమనించదగింది. ఈ ఎన్నికల్లో కూడ తిమ గెలుపు తిథ్యమని భావిస్తూవచ్చిన కమ్యూనిస్టులు ఫలితాలు ప్రకటింపబడిన మరుక్షణంలో విపరీతమయిన నిరాశకు లోనయ్యారని తెలుస్తున్నది. సూర్యనారాయణగారితో అధ్యక్షుడు స్థానానికి పోటీ చేసిన కమ్యూనిస్టు అభ్యర్థికి 228 ఓట్లున్ను, సూర్యనారాయణగారికి 540 ఓట్లున్ను వచ్చాయి. ఖమ్మంలో కమ్యూనిస్టుల ఘోరపరాజయానికి ఇది ప్రథమదశగా భావించబడుతున్నది.

సుద్ద వీరరాఘవులుగారు ఉపాధ్యక్షులుగానూ, వంగపు నారాయణగారు కార్యదర్శిగానూ ఎన్నుకోబడ్డారు. (స్వ. వి.)

మైసూరు చందనం చెట్లకు తెగులు

విదేశీ నిపుణుల సహాయానికై అభ్యర్థన

మైసూరు, డిశంబరు 15: మైసూరు రాష్ట్రంలో చందనం చెట్లకు తీరని నష్టం తెచ్చి పెడుతున్న తెగులును నిర్మూలించడానికి పాటుపడుతున్న పరిశోధన కృషిలో తోడ్పడుటకు విదేశీ అడవుల విజ్ఞాన నిపుణులు ఆహ్వానింపబడినట్లు మైసూరు వ్యవసాయ మంత్రి నాగనగౌడుగారు గతిపోయవారంవాడు శేషియోలో మాట్లాడుతూ ఉన్నారు.

చందన తైలం విక్రయం మూలంగా మైసూరు ఏటేటా సుమారు రు.75లక్షలు సంపాదిస్తూ ఉండినట్లు ఆయన చెప్పారు. కాని ఆ చందనం చెట్లకు పట్టుతున్న తెగులుమూలంగా ఆ ఆదాయానికి మంచి చెబ్బతగులుతున్నదనీ, ఆ తెగులు మూలంగా వేలకొద్దీ చెట్లు ఎండిపోయాయనీకూడ ఆయనన్నారు. ఈ వ్యాధి నిర్మూలనకు యాభైసంవత్సరాలనుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయిగాని, అది ఇంతవరకూ ఫలించలేదనికూడ ఆయన తెలియజేశారు.

అంధ్రహైకోర్టుశలవులు

గుంటూరు, డిసెంబరు 15: 1955 ఏప్రిల్ 18 వ తేదీనుంచి జూన్ 24-వ తేదీవరకూ (రెండు రోజులూ కలిపి) ఆంధ్ర హైకోర్టుకు వేసవి శెలవులు. 1955 అక్టోబరు 24. 25, 26 తేదీలు ఆంధ్ర హైకోర్టుకు దసరా శెలవులు. అక్టోబరు 27 28 తేదీలు కూడా కలిపి మొత్తం శెలవులు నాలుగురోజులు. 1955 డిశంబరు 21-వ తేదీనుంచి 30-వ తేదీ వరకూ క్రిస్మస్ శెలవులు.

సైన్సు క్లబ్బులకు ధనసహాయం

డా॥ భట్నాగర్‌కు విశాఖ సైన్సుక్లబ్బు విజ్ఞప్తి

విశాఖపట్టణము, డిసెంబరు 15: స్థానిక "సైన్సుక్లబ్బు" సభ్యులు కిరి వారంనాడు ఆంధ్రవిశ్వకళా పరిషత్తు ఆవరణలో శ్రీ భట్నాగరుకు స్వాగత పత్రం సమర్పించారు.

స్వాతిపత్రంలో ఈ పట్టణంలో నెలకొల్పబడిన సైన్సుక్లబ్బులాటి సంస్థలకు కేంద్రప్రభుత్వము ధనసహాయం చేయాలన్నారు.

డా॥ శాంతస్వరూప్ భట్నాగరుగారు, తెలుగు అనేక విశ్వవిద్యాలయములను సందర్శించి వాటి కార్యకలాపములు దగ్గరనుండియా, అయితే ఆంధ్ర విశ్వకళా పరిషత్తు శాస్త్ర పరిశోధనలలో చేసేకృషి తిరుగు మహాసందర్శనగా వుందనీ చెప్పారు. "ఈ పరిశోధనలు చేస్తున్నవారు చాలా ప్రతిభావంతులు. కేవలమూ శాస్త్రములు చదువుకు సేవారు, కొంచెం కొంచెంగా, కళలలోనూ, "హ్యూమానిటిస్"లోనూ, జ్ఞానం అలవరుచుకోవాలి. "హ్యూమానిటీస్" చదువుకు సేవారు శాస్త్రములలో ప్రాథమిక ప్రాతిపదిక సైనా, నేర్చుకోవాలన్నారు.

"పాశ్చాత్య దేశములలోనూ, అమెరికాలోనూ, సైన్సు క్లబ్బులున్నాయి. అక్కడ వృద్ధులూ, బాలురూకూడా పనిచేస్తారు. ఈలా వీరు కలిసిపని చేయడంలో నిజమైన ప్రతిభావంతులను కనుక్కొని వారికి ప్రోత్సాహమిచ్చేందుకు వీలవుతుంది" అన్నారు.

విశ్వకళా పరిషత్తులు ప్రాథమిక పర్యద్వారా ఇలువంటి సంస్థలను ధనసహాయం ఆశిస్తే ఈ సంస్థల యోగ్యతలను గ్రహించి ప్రభుత్వమునకు సిఫార్సు చేస్తే ధనసహాయం లభింపవచ్చున్నారు.

మరొక బాలయోగి

పెద్దాపురం, డిశంబరు 18: ఈ తాలూకా రాయవరంలో కాళ్లేపల్లి తమ్మయ్యగారి కుమారుడు వీర్రాజు (25 సం॥రములు) 4-11-1954 నుంచి ఆహారం వర్జించి ధ్యానస్థితిలో ఉన్నారు. అతను ఏమాత్రము చిక్కిపోలేదు.

చుట్టుప్రక్కల గ్రామాలనుంచి చాలామంది వచ్చి చూచిపోతున్నారు. శ్రీరామపరమానంద బాలయోగి అను పేరుతో తనను పిలువవలసిందని చెప్పినట్లు తెలిపింది. (స్వ. వి.)

గుడివాడలో నాటిక రచయితకు సన్మానం

గుడివాడ, డిశంబరు 18: గుడివాడ మున్సిపల్ హైస్కూలులో వి. శేషాచార్యులుగారి అధ్యక్షతన ఇందరు వాస్తవ్యులైన చిత్రకళ మానుమంతరావుగార్కి నిన్న సన్మానంచేశారు. డా॥ అడుసుమిల్లి నారాయణరావు, మాచిబొట్ల గోపాలకృష్ణమూర్తి, పైడిమర్రి పత్యన్నారాయణగారలు మున్నగు ప్రముఖులు పాల్గొన్నారు.

కాశాని నరసింహారావుగారి పద్యపఠనంతో సభ ప్రారంభమైంది. జాస్తి వెంకట నరసయ్యగారు సభను ప్రారంభిస్తూ కళలు లోకక్షేమాన్ని లక్ష్యంగా గాదనలు సాగించాలన్నారు. మానుమంతరావుగారి నాటకరచన కొలిన్ని ప్రశంసిస్తూ కళలను పోషించాలన్నారు.

ఏనుగధాటి కంచి నరదరాజుగారు శ్రీయుతులు రామిరెడ్డి నారాయణరెడ్డి, వి. పింగాల రెడ్డిగారలు పంపిన సందేశము చదివారు. కోగంటి దుర్గామల్లిఖార్జునరావుగారు సన్మానం ఏర్పాటు చేసిన భారతీ సన్మాన సంఘం తరపున సన్మానపత్రాన్ని సమర్పించి, ఖద్దరు శాలువతో సత్కరించారు.

శ్రీ రాంవీర బ్రహ్మశర్మ, కృతివంటి వెంకటేశ్వరరావుగారలు ప్రశంసా పద్యాలు చదివారు. మోహన్‌గారు కవిగారి నాటకంనుంచి పద్యాలు చదివి వినిపించారు. తోపల్ రత్నం, కొలవన్ను వీరబ్రహ్మశర్మ, జి. వి. రాఘవులు గారలు ప్రసంగించారు.

మానుమంతరావుగారు సద్యస్ఫురణంలో తగిన విధంగా సమాధానం చెప్పిన తర్వాత దుర్గా మల్లిఖార్జునరావుగారి అభివందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

తెనాలి న్యాయవాది మృతి

తెనాలి, డిశంబరు 15: తెనాలి న్యాయవాద సంఘ ఉపాధ్యక్షుడు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రసిద్ధ క్రిమినల్ లాయరు నగు శ్రీ ఎస్. కొయాజీరావుగారు కొద్దికాలంగా అస్వస్థులుగా ఉంటూ శ్రీరం రాత్రి చనిపోయారు. వారి వయస్సు 50 సం॥రాలు భార్య యిద్దరుకుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

వారి మృతికి గౌరవ సూచకంగా ప్రిన్సిపల్ జానర్ సెషన్ జడ్జికోర్టు తదితర కోర్టులు పదిహేను నిముషాలు వాయిదా వేయబడినవి.

పశ్చిమ గోదావరి ర

ప్రజా స్వామికానికీ, నియంత్రృత్వానికీ పోటీ

ఎన్నికల్లో కాంగ్రెసును గెలిపించి విశాలాంధ్రను సాధించుకోవాలి

ఏలూరు సభలో వాయుకుల ఉద్బోధ

ఏలూరు, డిసెంబరు 14:"ఆంధ్రలో త్వరలో జరుగనున్న ఎన్నికలు ప్రజా స్వామిక పరిపాలనకూ నియంత్రృత్వ పరిపాలనకూ జరుగుతున్న సంఘర్షణ ఆంధ్రులు విశాలాంధ్రను ఏర్పాటు చేసుకొనడమో లేక దానికి నీళ్లు వదులు కొనడమే యీ ఎన్నికలలో తేలవలసి ఉన్నది" అని ఎన్నికల ప్రచార కార్యక్రమానికి నాందిగా ఇక్కడ జరిగిన సభలో శ్రీయుతులు అయ్యతేశ్వర కాశేశ్వరరావు, టంగుటూరి ప్రకాశంపంతులు, కల్లూరు సుబ్బారావుగారలు అన్నారు. సభికు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శీర్ల బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు.

కాశేశ్వరరావుగారు తమ ప్రసంగంలో యిలా అన్నారు:

"ఆంధ్రులు చిరకాలంగా చేసిన కృషి ఫలితంగా అసమగ్రమైన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. సమగ్రమైన విశాలాంధ్ర ఇంకా యేర్పడవలసి వున్నది. కనుక ఆంధ్రులు విశాలాంధ్రను ఏర్పరచుకుంటారా లేక దానికి నీళ్లు వదులుకుంటారా అనేది ఈ యెన్నికలలో తేలవలసిన సమస్య. ఫజలాలీ కమిషనుకు సాక్ష్యం ఇవ్వడానికి నేను వెళ్ళిన సందర్భంలో ఆంధ్రలో కమ్యూనిస్టులు ఇదివరలో కొన్ని స్థానాలు సంపాదించుకొన్నారు గదా, తెలంగాణాజిల్లాలు కూడా ఆంధ్రలో కలిస్తే విశాలాంధ్రలో కమ్యూనిస్టులదే పైచెయ్యి అవుతుందేమోనన్న భయాన్ని వారు వెల్లడించారు. అట్టి అన్నదేమీ జరగదని నచ్చ చెప్పాను. కాగా చివరలో తిరువాన్కూరు కొచ్చిన్, ఆంధ్ర రాష్ట్రాలలో త్రిముఖ కమ్యూనిస్టులు సంపాదించారు. ఈ యెన్నికలలో కమ్యూనిస్టులకు స్థానం లేకుండా చేసే విశాలాంధ్ర లక్ష్యాన్ని సాధించగలుగుతాము. అప్పుడు విశాఖపట్నం రాజధాని అయి రాజధాని సమస్యలనే వేపీ లేకుండా పోతుంది. ఆంధ్రలో ముఖ్యంగా పోటీ కాంగ్రెసు - కమ్యూనిస్టుల మధ్యనే మిగిలినవి అట్టే గమనించవలసి వుంటుంది. రేపు జరిగే యెన్నికలు ప్రజా స్వామికానికీ నియంత్రృత్వానికీ గాని ఎన్నో కొన్ని సంస్థానాలు ఏర్పడుతూ, కొన్ని ప్రాజెక్టుల పనులు జరిగే పోరాటం కాదిది. ఈ దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎన్నికలలో వోటు చెయ్యాలి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడతరువాత జరుగుతున్న మొదటిఎన్నికలు ఇవే. ఈ మొదటి ఎన్నికలలోనే ఆంధ్రులు కమ్యూనిస్టులను గెలిపించి తమ ఎన్నికల హక్కునూ, ఓటు హక్కునూ కోల్పోదలిచారో లేక ప్రజాస్వామికపద్ధతిలో ఎన్నికలద్వారా తమ అభిప్రాయాన్ని ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడానికీ, ఇష్టంలేని ప్రభుత్వాన్ని తొలగించడానికీ తమకు గల హక్కునూ రక్షించుకొంటారా అనేది యీ రోజు ప్రజలముందున్న సమస్య. ఈ మొదటి ఎన్నికలనే ఆఖరు ఎన్నికలా? చేసారా? అని ప్రశ్నిస్తున్నాను. కమ్యూనిస్టుల నియంత్రృత్వంలో ఎన్నికలు ఉండడానికి వీలు లేదు—అవకాశంలేదు. ఇది ఆంధ్రకు సంబంధించిన సమస్యయే కాక ప్రపంచమంతటికీ సమస్య. ఈ యెన్నికలలో ఆంధ్రులు ఏమి చెయ్యనున్నారని ప్రపంచమంతా ఎదురు చూస్తున్నది."

ప్రకాశంగారి ప్రసంగం

తరువాత టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"మంత్రివర్గం పడిపోయిన వెంటనే ఒరిస్సాలోని ఆంధ్రులు అగచాట్లపాలవ్యూరని తెలిసి విషయం విచారించడానికి వెళ్ళి తిరిగి వస్తున్నాను. గాంధీగారు మహోత్కృష్టమైన ఉద్యమం జరిపించి మనందరికీ ఘనమైన విజయం కలుగుచ్చి దరైన దోవ చూపించి వదిలివారు మనందరిగిలవి నేకంతో వ్యవహరించాము. ఆ ఫలితంగా అనేక దిక్కులలోకి వచ్చాము. మళ్లీ ఢిల్లీ వెళ్ళి బలుగురి మధ్య ఏకమత్యం కుదిర్చేందుకు ప్రయత్నించాము. ఇంకా చెయవలసినపని పూర్తి కాలేదు. ఈ రోజున అమెహతాగారువచ్చి మాసమావేశంలో పాల్గొన్నారు. మా ప్రయత్నాలు సఫలమవుతాయనే ఆశిస్తున్నాం."

తరువాత కల్లూరు సుబ్బారావుగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

"ఆంధ్రదేశంలో ఇదివరలో అనేకమంది రాజులు రాజ్యం చేశారు. అనేక రాజ్యాలు పడిపోయాయి. కొలదిరోజులకంటనే ప్రజాస్వామిక సంప్రదాయంలో యేర్పడ్డ ప్రభుత్వంకూడా పడిపోయింది. ఇది వరకు రాజులు తిథప్రజా అనేసామ్యం ఈనాడు యథాప్రజా తిథ్రాజ్యం మాత్రం వచ్చిన్నది. ప్రజలు కాంగ్రెసువారికి వోటు ఇస్తే ప్రజా స్వామ్యం యేర్పడుతుంది. కమ్యూనిస్టులకు వోటు ఇస్తే నియంతృత్వం ఏర్పడుతుంది. సాంతంగా సంతంత్రాంగం చేసే స్వతంత్రులకు వోటు ఇస్తే స్వతంత్రుల రాజ్యం యేర్పడుతుంది. ఎవరికి వోటు ఇవ్వాలో ప్రజలే నిర్ణయించుకోవాలి.

"భారత దేశానికి కాంగ్రెసు స్వాతంత్ర్యం సంపాదించింది. ఆ స్వాతంత్ర్యాన్ని హరించివేయాలని తిరిగి రష్యా దాస్యంకింద పరాధీన దేశంగా చేయడానికి ప్రయత్నించే కమ్యూనిస్టులకు వోటు ఇచ్చే విషయంగురించి ప్రజలు బాగా ఆలోచించుకోవాలి. ప్రజాస్వామికమన్నా, ఎన్నికలన్నా వారికి సమ్మకంలేదు. వారికి వారి రష్యాగురువు నుంచి "ఈపట్ట సమ్మతిమైన మార్గాలను చట్టవిరుద్ధమైన ప్రయోజనాల సాధనకు ఉపయోగించండి" అనే సందేశం వచ్చింది. అందువల్ల ఎలాగయినా ప్రజలను బుజ్జగించి, ఆశలు గొల్పి, మాయలు చేసి వోట్లు సంపాదించి అధికారం చేజిక్కించుకొని, తరువాత ఈ వోటింగువిధానానికీ ఎన్నికల విధానానికీ స్వస్తిచెప్పాలని ఉద్దేశిస్తున్నారువారు.

"నేను 'సందికొండ' 'పందికొండ' అని అభివర్ణించానని కొన్ని పత్రికలు వ్రాశాయి. నేను సందికొండప్రాజెక్టుకు విరోధినికాను. కాని మాటలు మాట్లాడడంలో రెండు మాటలు కలిపి మాట్లాడడం వాడుకలోఉన్న విషయమే. ఏదో మాటపద్ధతిని అన్నదానికి విశేషార్థంకలిపించి ప్రచారంచేస్తున్నారు. సందికొండప్రాజెక్టురావాలని కృషి చేసినవారిలో నేనూ ఒకణ్ణి. దానితో పాటు తుంగభద్ర ఎగువకాలవకూడా రావాలన్నాం.

"సందికొండ ప్రాజెక్టును మాత్రమే తెప్పిస్తున్నామని కమ్యూనిస్టులు ప్రగల్భాలుకొడుతూ వచ్చారు. మన ప్రభుత్వంకూడా సందికొండప్రాజెక్టు ఒక్కదానికే కృషిచేసి దాన్ని సాధిస్తే అదీ తామే సాధించామని కమ్యూనిస్టులు ప్రచారం చేసుకొంటారు. కనుక ఈ రెండు ప్రాజెక్టులూ కావాలని పట్టుపట్టాము. రెండూ సాధించాము.

"శాసనసభ రద్దుఅయ్యేటప్పటికి కమ్యూనిస్టుల కోట్లు చల్లబడాయి. శాసనసభ అలాగే ఉంటే, కాంగ్రెసును నిమర్శించే రంగంగా దాన్ని వినియోగించుకోవాలని మనుకున్నారు. అట్టి సమయంలో కంకరరెడ్డిగారు వ్యతిరేకంగా వోటు చేసి ప్రభుత్వాన్ని పడదోసేసరికి "మా ప్రాణాలకు ఈయన కెక్కడ దాపురించాడురా" అని వారు విచారించారు. శంకరరెడ్డిగారు కాని పనిచేసినా మాకుకండ తెరుపు కలిగించి మళ్ళీ ప్రజలవద్దకు వెళ్లే అవకాశం కలిపించాడని సంతోషించాము."

తరువాత చదలవాడ పిచ్చయ్యగారు ప్రసంగించారు. (స్వ. వి.)

'కాంగ్రెసు గెలిస్తేనె రాష్ట్రాభివృద్ధి'

శ్రీ గోపాలరెడ్డి అల్లూరి సత్యనారాయణరాజు గారల ఉద్బోధ

విశాఖపట్టణం, డిసెంబరు 18: వచ్చే యెన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు విజయం చేకూర్చి కాంగ్రెసు ప్రభుత్వమును ఏర్పాటుచేస్తే ఆంధ్రరాష్ట్రం యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని ఎన్నికల ప్రచారం సందర్భంలో యిక్కడ జరిగిన సభలో శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు గారలుఅన్నారు. సభకు అల్లూరి సత్యనారాయణరాజు గారు అధ్యక్షతవహించారు.

సత్యనారాయణరాజుగారు తమ ప్రసంగంలో "దిండటి ఎన్నికలలో కాంగ్రెసు పరాజయానికి కారణాలను వివరించారు. కంట్రోళ్ళు మీదలయి సవాటి కారణంగా ప్రజలకు కాంగ్రెసువట్ల కలిగిన అసంతృప్తి కారణంగా కిందటి ఎన్నికలలో కమ్యూనిస్టులకు 40 స్థానాలు లభించినవన్నారు. అతరువాత ఆంధ్రలో ఇటీవల జరిగిన 4 ఉపఎన్నికలలో నూ కాంగ్రెసు కివిజయం కలిగినదంటూ సత్యనారాయణరాజుగారుఇలా ప్రసంగించారు:

"దేశంలో పరిస్థితులు ఇప్పుడుఅన్ని విధాలా కాంగ్రెసుకు అనుకూలంగా మారినవి. పదమూడు నెలల జీవితంలో ఆంధ్రరాష్ట్రప్రభుత్వం అనేక ప్రణాళికలను అమలుజరిపింది. రెండు మూడు నెలల్లో సందికొండ ప్రాజెక్టుకు కూడా శంకుస్థాపన జరుగుతుందని నా నమ్మకము. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

అతరువాత ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ప్రసంగిస్తూ ఆంధ్రకేకాక భారతదేశానికంతటికీ ఈనాడు ప్రధాని నెహ్రూ నాయకత్వం అత్యంతావశ్యకమన్నారు. ప్రధాని నెహ్రూ ప్రభోధించినసహజీవనవిధానాన్ని ప్రశంసించుచు ఒకవేళ రష్యా చైనాదేశాల కమ్యూనిస్టులు ప్రధాని నెహ్రూను ప్రశంసించుచుండగా భారత కమ్యూనిస్టులు నెహ్రూను విమర్శించడాన్ని శ్రీ గోపాలరెడ్డి నిరసించారు. ఆ తరువాత పందర్ల ప్రణాళికవల ప్రజలకు కలిగిన మంచిని వివరించి వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి, కాంగ్రెసు ప్రభుత్వమును ఏర్పాటు చేసే విషయంలో ప్రజలు తోడ్పడితే రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదన్నారు.

తిరుపతిలో కాంగ్రెసు కార్యాలయ ప్రారంభం

తిరుపతి, డిశం 16: తిరుపతి పట్టణంలో ఎస్. రామచారిగారు ఈనెల 14 వ తేదీన కాంగ్రెసు కార్యాలయాన్ని తెరచారు. లోకసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ చిత్రపటాన్ని పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్. వెంకటకృష్ణమాచారిగారు ఆవిష్కరించారు. కార్యాలయ భవనంమీద తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ సి. ఇ. రామస్వామిగారు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్. నారాయణస్వామి, కె. వెంకయ్య, గోవిందస్వామిగారలు ప్రసంగించారు. (స్వ. వి)

ఎన్నికల నిర్వహణకు ఇళ్లు, వాహనాలు

జిల్లా ఉద్యోగులకు స్వాధీనం చేసుకొనే అధికారం

కర్నూలు, డిశం 16 ఎన్నికలనిర్వహణార్థం వ్యక్తులకు చెందిన యిళ్లికు గాని, వాహనాలనుగాని స్వాధీనపరచుకొనడానికి ప్రజాప్రాతినిధ్య చట్టంలో 168, 164, 166 నిబంధనల ప్రకారం ప్రభుత్వమునకున్న అధికారాన్ని, జిల్లా కలెక్టరకు రెవన్యూ డివిజనల్ ఆఫీసర్లకు రిటర్నింగు ఆఫీసరకు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లకు, దళులు చేస్తు, ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఎన్నికల సంరంభం

హిందూపురంతాలూకాలో వివిధ పార్టీల సన్నాహాలు

హిందూపురం, డిసెంబరు 15 : ఈ తాలూకాలోని వివిధ పార్టీలూ ఎన్నికల సన్నాహాలు చురుగా జరుపుతున్నవి. పోటర్లు జాబితాలు ప్రకటించబడినవి. ఈనియోజక వర్గంలోని జనరలు స్థానానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కల్లూరు సుబ్బారావుగారూ, రిజర్వుడ్ స్థానానికి శ్రీమతి బి. అంజనప్పరుక్మిణీదేవిగారలు కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేస్తారని తెలుస్తున్నది. కాంగ్రెసు అభ్యర్థిత్వం కొరకు శ్రీ బొమ్మనపల్లి తిమ్మారెడ్డి, మడకశిర తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనందకృష్ణయ్యగారలు కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది. రిజర్వు స్థానానికి శ్రీ డి. కె. పతిగారు ప్రయత్నిస్తున్నారట. మాజీ శాసనసభ్యుడు శ్రీ ఆర్. శిద్దన్నగౌడ్ గారు కూడా పోటీ చేస్తారని తెలిసింది.

కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం ఇంకా తేలలేదు కనుక పి. ఎస్. పి. అభ్యర్థుల విషయం కూడా తేలలేదు. ఈనియోజక వర్గంలోని రెండు స్థానాలకూ తప్పకుండా పోటీ నిలుపుతామని స్థానిక ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు అంటున్నారు. వారుకూడా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈనియోజక వర్గంలోని ముస్లిములు వోట్లు ఎవరికీ అనే విషయం జనవరి 2 వ తేదీన జరిగే ముస్లిమ్ నాయకుల సమావేశంలో నిర్ణయమవుతుందని రానున్న ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడదలచిన జన్నాఖాదర్ సాహెబ్ గారు అన్నారు. మొత్తంమీద ఈ ప్రాంతంలో యీసారి ఎన్నికలలో త్రైపాక్షికపోటీ తప్పదను కుంటున్నారు. కమ్యూనిస్టు పార్టివారు ఈ నియోజక వర్గంలో పోటీచేయరని తెలిసింది.

గోరంట్ల నియోజక వర్గంలో కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలు పోటీచేయ నున్నవట. ఏనుకొండ, పల్లమాడ, కదిరి నియోజక వర్గములలో కూడా ఎన్నికల ప్రచారం చురుగా జరుగుతున్నది. (స్వ. వి)

ఎన్నికలను వాయిదా వెయ్యాలని విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 15 : ఆంధ్రలో జరుగనున్న ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమ తమ మిత్రులను, సంప్రదించి కొలవలసిన సన్నాహాలన్నీ చేసుకొనడానికి వీలు గా అభ్యర్థుల నామినేషన్లు దాఖలుచేసే వ్యవధిని పొడిగించాలనీ, ఎన్నికలను కనీసం మరో నెల వాయిదావెయ్యాలనీ విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ ప్రధానకార్యదర్శి సీ. వెంకట్రామయ్యగారు ఆంధ్రగవర్నరుకు వ్రాశారు.

'ముఖ్య విషయాలలో అభిప్రాయభేదాలు లేవు'

ఐక్యతకు జరుగుతున్న కృషి ఫలించవచ్చు ననిశ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

కర్నూలు, డిసెంబరు 16 : "ముఖ్యవిషయాలపై అభిప్రాయభేదాలేమీ లేనేలేవు. కాంగ్రెసులో కలిసి పోవలసిందిగా ఆయాపార్టీలను కోరడం జరగలేదు. ఎన్నికలు పూర్తి అయిన తరువాత ఈపార్టీలన్నీకలిసి ఒకే ఒక శాసన సభాపార్టీగా వ్యవహరించుతవి. కృషికార్ లోక్‌పార్టీ, ప్రజాపార్టీ, కాంగ్రెసు పార్టీలమధ్య పరస్పర సుహృద్భావంతో జరుగుతున్న సంప్రదింపులు సఫలమవుతవని ఆశిస్తున్నాము." అని మాజీ ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు ఈ వేళ యిక్కడ అన్నారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఆయన యింకా యిలా చెప్పారు:

"వచ్చే యెన్నికలలో పోటీ చేసే కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు యీ నెల 18వ తేదీ తరువాతనూ 25 తేదీలోగా ప్రకటించబడవచ్చు.

"ముఖ్యమైన అభిప్రాయ భేధాలేమీ లేనేలేవు. కాంగ్రెసులో కలిసి పోవలసిందిగా ఆయా పార్టీలను కోరడంలేదు. ఎన్నికలయి పోయిన తరువాత ఈ సభ్యులందరూ కలిసి ఒకటిగా శాసనసభా పక్షంగా వ్యవహరిస్తారు. ఒకే పార్టీ, ఒకే క్రమశిక్షణ, ఒకే నాయకుడు, ఒకే ఎన్నికల ప్రణాళిక అనే ప్రాతిపదిక మీద యీ సమాలోచనలు జరుగుతున్నవి. ప మన్షి ఎన్నికల ప్రణాళిక ఉంటుంది. ఒకే ఎన్నికల ప్రణాళిక ఒక నాయకుడుఅనేసూత్రాన్ని ఆమోదించితే మిగిలినవన్నీ చిన్నచిన్న విషయాలు. శ్రీయుతులు ఎన్. జి. రంగా, టి. విశ్వనాథం గారలతో మేము సంప్రదింపులు జరిపాము. మాజీ గీతపనివారికి వృత్తులుమీద పింఛ దానికి ఎమ్. వెంకటయ్యగారు సూచించిన ఒక స్కీమును మేము ఆమోదించాము గనుక మద్యనిషేధంవిషయంలోకూడా యిక యే పార్టీకీ యెట్టి అభ్యంతరమూ ఉండవలసిన అవసరం ఉండబోదు. మద్యనిషేధాన్ని రద్దుచెయ్యాలని కృషికార్‌లోక్ పార్టీకూడాఎన్నడూ అనలేదు. కాకపోతే మాజీగీతపనివారికి వృత్తులు మా సింఛాలని వారు కోరారు. ఇప్పుడు వెంకటయ్యగారి స్కీమును ఆమోదించాము. గనుక ఉభయపక్షాలూ పరస్పర సుహృద్భావంతో ముందు వ్యవహరించడానికి అభ్యంతర మేమీ ఉండరాదు.

అభ్యర్థుల నిర్ణాయక ఉప సంఘం

"అభ్యర్థుల నిర్ణయం విషయంలో కాంగ్రెసు యింకా తుది నిర్ణయాలు చెయ్యలేదు. అభ్యర్థుల నిర్ణయానికి ఆంధ్ర కాంగ్రెసు నియమించిన ఉప సంఘ సభ్యులు శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, సంజీవరెడ్డి, ప్రకాశంపంతులు, కళా వెంకట్రావుగారలు యీ నెలలోపు తేదీన విజయవాడలో సమావేశమవుతున్నారు."

అభ్యర్థుల జాబితా ఎప్పుడు ప్రకటిస్తారని ఆశించవచ్చునని ప్రశ్నించగా ఈ నెల 18-వ తేదీ తరువాతనూ 25 వ తేదీలోగానూ ఎప్పుడయినా అభ్యర్థుల జాబితా ప్రకటన జరగవచ్చునని, వ్యవధి చేసి మాట నిజమేఅయినా ఒకటి రెండు రోజులు ఆలస్యమయినాసరే తొందరపడి వ్యవహరించ దలుచుకోలేదని సంజీవరెడ్డిగారు చెప్పారు.

ప్రజాపార్టీ, కృషికార్‌లోక్ పార్టీల మధ్య ఎన్నికల మైత్రి గురించి ప్రశ్నించగా ఇప్పుడే తొందరపడి యేమీ చెప్పే అవకాశంలేదనీ ఉభయపక్షాలూ పరస్పర సుహృద్భావంతో వ్యవహరిస్తే ఈ సంప్రదింపులు సఫలమవుతవనే ఆశిస్తున్నామన్నారు.

మరి ఏ ఇతర పార్టీతోనైనా సంప్రదింపులు జరుగుతున్నవా అని ప్రశ్నించగా ప్రజా సోషలిస్టుపార్టీ కనుక దానితో ఎన్నికల మైత్రి సంప్రదింపులు జరపడము నేది లేదన్నారు.

స్పీకరు నియోజకవర్గానికి రాజకీయ పార్టీలు పోటీ నిలబెట్టరాదని పల్లపాటి వెంకట్రామయ్యగారు చేసిన సూచనను గురించి ప్రశ్నించగా ఈ సంప్రదాయాన్ని ఇతర పార్టీలు మన్నిస్తే కాంగ్రెసువారి కూడా గౌరవిస్తుం దని సంజీవరెడ్డిగారు చెప్పారు. యిప్పుడు ఇతర పార్టీలు ఆ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నవి. కాంగ్రెసుపార్టి పోటీ చెయ్యకపోవడంలో అర్థమేమీ లేదని విమర్శించారు. పల్లపాటి వెంకట్రామయ్యగారిని కాంగ్రెసు అభ్యర్థిగా నిలబెట్టడానికి కాంగ్రెసుపార్టీకి అభ్యంతరమేమీ వుండదన్నారు.

దాదాపు అన్ని నియోజకవర్గాలకూ కాంగ్రెసు అభ్యర్థులను ప్రజాకాంగ్రెసు నిలబెడుతుంది. రద్దయిన శాసనసభలోని కాంగ్రెసుపార్టి సభ్యులందరినీ, ప్రభుత్వాన్ని సమర్థించినవారినీ అభ్యర్థులుగా నిర్ణయించడానికి కృషి జరుగుతుంది. క్రైస్తవులు, ముస్లీములు, వెనుకబడిన తరగతులు, మహిళలు మొదలయినవారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వబడుతుంది. ఇప్పుడు ఎన్నికల మైత్రి సమాలోచనలు జరుగుతున్న పార్టీలన్నింటికీ తరఫున సమష్టిగా ప్రకటించబడే ఎన్నికల ప్రణాళికలో మద్యనిషేధము, భూమి సంస్కరణలవంటివి ఉండగలవని కూడా సంజీవరెడ్డిగారు చెప్పారు.

సంజీవరెడ్డిగారు రేపురాత్రి ఇక్కడినుంచి విజయవాడ వెళతారు. 26 వ తేదీకి ఇక్కడికి తిరిగివస్తారు.

ప్రజా సోషలిస్టుపార్టీ వైఖరికి హర్షం

మదనపల్లి, డిసెంబరు 15 : ఆంధ్రలో వినూత్న ప్రజాస్వామిక పద్ధతిన్ని నెలకొల్పాలని ఆంధ్రప్రజాసోషలిస్టు పార్టీచేసిన కార్యక్రమవిధాన తీర్మానం పట్ల ఆంధ్ర పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. రెడ్డిగారు హర్షంప్రకటించారు.

సిద్ధాంతాలను అవతలపెట్టి ఏవిధంగానయినా పరిపాలనాధికారం చేపట్టాలని ఇటు కాంగ్రెసూ, అటు కమ్యూనిస్టుపార్టీకూడా కృషిచేస్తున్న యీ పరిస్థితులలో ఆంధ్రలోనికార్యాయిన ప్రజాస్వామిక సామ్యవాద ఉద్యమాన్ని సమర్థించాల్సినవారం అని ఆయన అన్నారు.

పెట్టుబడిదారుల పెత్తనంవల్లనూ, అంతఃకలహాలవల్లనూ కాంగ్రెసుపార్టి ప్రజలవిశ్వాసాన్ని కోలుపోయింది. ఇక కమ్యూనిస్టులు తమ ప్రజాస్వామిక వ్యతిరేకవిధానాలతో తమమీదనుంచి ప్రజలకు నమ్మకం తప్పి ఇతరులనెవరినీ గుర్తించడానికి నిరాకరించారు. కనుక ప్రజాస్వామిక శక్తులన్నీ సమైక్యమై వచ్చే యెన్నికలలో పోటీచేయవలసిన అవసరం ఏర్పడిందని కూడా రెడ్డిగారు చెప్పారు.

కర్నూలునుంచి గౌడ సంఘ అధ్యక్షుని పోటి

కర్నూలు, డిశం 16: కర్నూలు జిల్లా గౌడసంఘ అధ్యక్షులు ఆర్. అయ్యన్నగౌడ్ గారు కర్నూలు పట్టణ నియోజకవర్గంనుంచి స్వతంత్రాభ్యర్థిగా పోటీ చేస్తామని ప్రకటించారు.

ఇచ్ఛాపురంకు లచ్చన్నగారి రాక

ఇచ్ఛాపురం, డిసెంబరు 14 : కృషికార్‌లోక్‌పార్టీ నాయకులు గౌతు లచ్చన్నగారు ఈ రోజున బారువనుంచి ఇక్కడికు వచ్చారు. స్థానిక పార్టీ పెద్దలు కె. జయ్యర్ స్వామి, ఉప్పాడి రంగబాబు, రాజవాల రామారావు, గంతా గోపాలస్వామి, వచ్చా రామమూర్తిగార్లు స్వాగతమిచ్చారు. ఎన్నికల బహిరంగసభ జరిగింది.

ఇంటర్మీడియట్ దశలో సర్వింగు

మైసూరు ముఖ్య మంత్రి యోచన

బెంగుళూరు, డిసెంబరు 15 : నూతన విద్యా సంస్కరణల ప్రణాళిక భాగంగా ఇంటర్మీడియట్ దశలో సర్వింగును ఒక పాఠ్యాంగా ప్రవేశ పెట్టేటట్లు తాము చూడగోరుతున్నామని మైసూరు ముఖ్యమంత్రి కె. హనుమంతయ్యగారు ఇవాళ ఇక్కడ అఖిల భారత శిక్షిత సర్వేల సంఘం 43 వ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు. సర్వింగు వృత్తిని ఆయన మెచ్చుకొన్నారు. ఈ మహాసభకు ఖుర్షిద్ ఖాన్ సతీ అధ్యక్షత వహించారు. కొత్త కొత్త వైద్య కళాశాలలు స్థాపించి డాక్టర్ల సంఖ్య పెంచడానికి శ్రద్ధవహిస్తున్నా రేకాని, సర్వేల సంఖ్య పెంచడానికి ఎవరూ తగిన శ్రద్ధ పెట్టడం లేదని అధ్యక్షురాలు తన ప్రసంగంలో విమర్శించింది. ఇండియాలో సర్వేల సంఖ్య ఏకేసి డాక్టర్లకు ఒకటి వంతున ఉన్నట్లూ, ఇంగ్లాండులో ఒక్కక్క డాక్టరుకూ మూడేసి సర్వేల చొప్పున ఉన్నట్లూ ఆమె తన ప్రసంగంలో తెలియజేసింది.

భారత దేశంలోని అన్ని ప్రాంతాల నుంచీ దాదాపు 60 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు. ప్రత్యేకోపన్యాసం పైన పాకిస్తాన్, సింహళాలనుంచి కూడ కొందరు సర్వేలు ఈ సభకు వచ్చారు.

సూళ్లూరుపేటలో 16 దుక్కుల వర్షం

సూళ్ళూరుపేట, డిశంబరు 15: ఈనెల 11 నుంచి 14 వరకు ఇదట 16 దుక్కులవర్షం కురిసింది. గ్రాండ్ ట్రంక్ రోడ్డుపై గండ్లు పడటం చేతి, సుమారు 50 లారీలు, కొన్నికార్లు సూళ్ళూరుపేట-తడ మధ్య నిలిపివేయబడినవి. రెండురోజుల్లో అవి కదలవచ్చును. (స్వ. వి.)

భీమవరంలో కమ్యూనిస్టుల సభ

పోయినప్రభుత్వవిధానాలపై నండూరి ప్రసాదరావుగారి విమర్శ

భీమవరం, డిసెంబరు 15: కాంగ్రెసు ప్రభుత్వం అమలు జరిపిన మద్యనిషేధ విధానంవల్ల త్రాగుడు దురలవాటు తగ్గక పోగా ప్రభుత్వం ఆదాయం కోల్పోవలసి వచ్చిందని యూనియన్ బండి పోలిశెట్టిగారి అధ్యక్షతన జరిగిన కమ్యూనిస్టుల ఎన్నికల ప్రచార సభలో నండూరి ప్రసాదరావుగారు విమర్శించారు. ప్రభుత్వ బంజరు భూములు పంపిణీ విధానాన్ని విమర్శించి తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈనాము భూములనూ, జమీందారీ భూములనూ స్వాధీనం చేసుకొని భూములు లేని పేదవారికి పంపిణీ చేస్తామని వివరించి వచ్చే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించ వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తరువాతి గొట్టుముక్కల వెంకట్రామరాజుగారు ప్రసంగిస్తూ శాసనసభలో తమ పార్టీ ప్రతినిధులంతా వుండి ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించుతూండడం వల్లనే రాష్ట్రం ప్రస్తుతం యీ స్థితిలో నయినా వున్నదన్నారు. వచ్చే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించ వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అటు తరువాతి "కాంగ్రెసు మంత్రులు" అనే బుర్రకథ కాలక్షేపం జరిగింది. (స్వ. వి.)

కడప జిల్లాలో ప్రచారం

కడప, డిసెంబరు 15 : కడప జిల్లా రైతుసంఘం కార్యదర్శి జె. వెంకట్రామరెడ్డిగారు కడపనియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి అని ప్రకటించబడినప్పటి నుంచీ ఈ పార్టీతరఫున ఎన్నికలప్రచారం చురుగా జరుగుతున్నది. ఈనెల 12 వ తేదీన 60 మంది పార్టీ కార్యకర్తలు పార్టీ జెండాలతో బల్లూరు, ఖాజీపేట, ఫిర్కాల లో సుమారు 40 గ్రామాలలో పర్యటించి ఎన్నికలప్రచారం చేసివచ్చారు.

ఇదేవిధంగా రెడ్డిపల్లి నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీకార్యకర్తలు జి. పెద్దిరెడ్డిగారి తరఫున ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సందర్భంలో ఆయా ప్రాంతాలలోని పార్టీ కార్యకర్తల సమావేశాలుకూడా జరుగుతున్నవి.

తాడిపర్తిలో సభ

తాడిపర్తి, డిసెంబరు 15: శ్రీ చింతరాయుని దేవాలయంవద్ద మైదానంలో కమ్యూనిస్టుపార్టీవారు వి. కె. ఆదినారాయణరెడ్డిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం బహిరంగసభ జరిపారు. ఈ సందర్భంలో వచ్చిన తిరిమెలవాగిరెడ్డిగారికి మున్సిపల్ కార్మికులు పూలమాలవేశారు.

ఆదినారాయణరెడ్డిగారు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులు ఎట్టి త్యాగానికైనా సంసిద్ధులే నన్నారు.

కమ్యూనిస్టునాయకులు తరిమెల వాగిరెడ్డిగారు ప్రసంగిస్తూ ప్రజల నోరుకొట్టి, కాంగ్రెసువారు తమకు కావలసిన పనులు చేసుకుంటున్నారని విమర్శించారు. అసెంబిలీలు మరమ్మతులకు గాను ఖాలాసామ్ము దుబారాగా ఖర్చు చేశారని పేర్కొన్నారు.

వాగిరెడ్డిగారి ఉపన్యాసమధ్యలో కొందరు ప్రశ్నలువేసి అవరోధం కలిగించగా, ఉపన్యాసం పూర్తిఅయాక ప్రశ్నలకు సమాధానం ఇస్తామని చెప్పినా ఇంకా అలరిచేయుటం జరిగింది. దానిమీద వాగిరెడ్డిగారు ఏపార్టీ సభలోనూ ఈ మాదిరిగా అల్లరిచేయరాదన్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానం తిర్వాతచెప్పారు.

వి. కె. ఆదినారాయణ రెడ్డి

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ మార్గశిర బ॥ పంచమి
1954 సం॥ డిసెంబరు 18 శనివారం
శ॥ దళము 22-30 మూ॥ తా॥ 8-8 సూర్యోదయం 9-56 ల 11-42 వ.
బ॥ దళము డిసెంబరు 19 ఆదివారం
ఆ॥ దళము 24-31 చిత్ర తా॥ 5-57 సూర్యోదయం 12-4 ల 16-51 వ.

ఆంధ్రపత్రిక

ఓడ లేయని యొకరించిన
పరపర యప్రియము తన పనంబున కగు దా
పొరుటకు నవనీయమునికి
పరాయజము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ జయ సం॥ మార్గశిర బ॥ పంచమి
శనివారం

యుగస్లావియా-భారతదేశాలు

యుగస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో భారతదేశాగమనం చరిత్రాత్మక సంఘటన. భారతదేశం ప్రాచ్య రాజ్యమైనా యుగస్లావియా పాశ్చాత్యరాజ్యమైనా రెండు దేశాల సమస్యలు ఒకేవిధమైనవి. భారతదేశ పరిహద్దులలో పరానే, యుగస్లావియా పరిహద్దులలోనూ బ్రహ్మాండమైన కమ్యూనిస్టురాజ్యాలు, ప్రజాస్వామిక రాజ్యాలు వున్నవి. కనుక రెండు దేశాల ప్రభుత్వాల దేశీయ, విదేశాంగ విధానాలు దాదాపు ఒకేవిధంగా వుండవలసివున్నది. రెండు దేశాలు ప్రధానంగా వ్యాపారాయిక దేశాలు, వ్యాపారాయిక సంస్కరణల విషయంలోనే మార్షల్ టిటో కమ్యూనిస్టు అధికారులు యుగస్లావియాను కమ్యూనిస్టు కూటమి నుంచి బహిష్కరించడం జరిగింది.

యుగస్లావియా కమ్యూనిస్టు కూటమి నుంచి బయటపడినా, యుగస్లావియా పాలకవర్గానికి కమ్యూనిజంలో విశ్వాసం తగ్గలేదు. కమ్యూనిస్టు రాజ్యస్థాపనకు, కమ్యూనిస్టు రాజ్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి, హింసాపూర్వకమే శరణ్యం కాదని మార్షల్ టిటో నిరూపించారు. అత్యంత క్లిష్టమైన అంతర్జాతీయ సమస్యలను శాంతియుత పద్ధతులలో, సమాధాన ధోరణిలో సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకో వచ్చునని మార్షల్ టిటో ఋజువుచేశారు. భారతి ప్రధాన మంత్రి ప్రవచించిన శాంతియుత సహజీవనంలో తమకు పూర్తి విశ్వాసం గలదని మార్షల్ టిటో ప్రకటించారు. యుద్ధ నివారణకు, ప్రపంచ శాంతి స్థాపనకు మరొక మార్గం లేదని వారు స్పష్టం చేశారు.

భారతదేశంలో ప్రవేశించగానే ప్రజలు మార్షల్ టిటో కిచ్చిన అఖండస్వాగతమే యుగస్లావియా-భారతదేశాలు ఎంతసన్నిహితంగా వున్నవో నిరూపించింది. భారతదేశంలో వారే ప్రాంతాలకి వెళ్ళినా ప్రజలు బారికట్టే ఘనస్వాగతాన్నివ్వగలరు. తమ పలకే శాంతిగానం చాంటించి, శాంతి సాధనకు కృషి చేయుచున్న దేశాలలో యుగస్లావియా ఒకటిఅని, ప్రపంచంలో శాంతి ప్రాంత విస్తరణకు ఈ రెండు దేశాల మైత్రి, సన్నిహితత్వం అవసరమని యుగస్లావియా ప్రజల పలకే భారతీయులూ గ్రహించారు.

మార్షల్ టిటో భారతీయ నాయకులతో జరుపు సంప్రతింపులు ఫలితంగా ప్రాక్-పశ్చిమరాజ్యాలను వేరుచేస్తున్న సమస్యల పరిష్కారానికి అనుకూల పరిస్థితులు ఏర్పడగలవు. యుగస్లావియా ప్రస్తుతం 'స్వేచ్ఛా' ప్రపంచానికీ, కమ్యూనిస్టు ప్రపంచానికీ కూడా సన్నిహితంగా వుంటున్నది. క్రెమ్లిన్ నాయకులు తిరిగి యుగస్లావియాతో స్నేహ సంబంధాలను ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్టాలిన్ మరణానంతరం మాస్కోలో వచ్చిన మార్పులను గురించి మార్షల్ టిటో తమ అభిప్రాయాలను పండిట్ నెహ్రూకు తెలుపవచ్చును. అట్లే చైనా, చైనానాయకులను గురించి మార్షల్ టిటో పండిట్ నెహ్రూ అభిప్రాయాలను తెలుసుకొనగలరు.

ఈ సంప్రతింపుల, ఈసమాలోచనల అనంతరమే పండిట్ నెహ్రూ జకర్తాలో జరిగే ఆఫ్రికా, ఆసియా రాజ్యాల సభలో పాల్గొంటారు. ఆతర్వాత లండన్‌లో జరిగే ప్రధానిమంత్రుల సమావేశంలో పాల్గొంటారు. వీటన్నింటి దృష్ట్యా ప్రస్తుతం ఢిల్లీలో జరుగుచున్న నెహ్రూ-టిటో సంప్రతింపులు చాలా ప్రధానమైనవి.

పండిట్ నెహ్రూ వచ్చే సంవత్సరం సోవియట్ ప్రభుత్వాహ్వానాన్ని అంగీకరించి రష్యా వెళ్లనున్నారు. 1954లో జరిగిన ప్రధాన సంఘటనలు 1955 లో యుద్ధప్రమాద నివారణకు, ప్రపంచ శాంతిసాధనకు దోహదం చేయగలవనే ఆశ కల్గుచున్నది. ఆసియాలో భారతి దేశంవలెనే, యూరప్‌లో యుగస్లావియా యుద్ధప్రమాద నివారణకు, సహజీవనంలో అన్ని దేశాలకు విశ్వాసం కల్గించడానికి కృషిచేయవచ్చును. చరిత్ర గతి మారే సమయం ఆసన్నమైనది.

ఆంధ్రసప్లిమెంటరీ పద్దులు

ఆంధ్ర ప్రభుత్వపు 1954-55 బడ్జెట్ ఒక ముఖ్యమైన పరిశీలనా ఫలితంగా రూపొంది ఉన్నట్లుంటే, ప్రస్తుతం లోక్‌సభలో ప్రవేశపెట్టబడిన సప్లిమెంటరీ బడ్జెట్ యాక్క అవసరం కలగకుండా పోయేది. ఈ సప్లిమెంటరీ బడ్జెట్‌లో ప్రవేశించిన ఖర్చులు కొత్తగా ఉత్పన్నమైనవి కావు. పైగా ఈ ఖర్చుల్లో చాలా భాగం కేంద్ర ప్రభుత్వమిచ్చే సహాయంతో జరగాల్సినవి. ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ, కేంద్రంనుంచి ఈ సహాయంవచ్చి ఖర్చుల కార్యక్రమానికి అడుముంటుంది అనే విశ్వాసం, ఇందుకు సంబంధించిన కేంద్రమంత్రులు, ప్లానింగ్ కమిషన్, ఆంధ్ర మంత్రులు, పదేపదే ప్రకటిస్తూనే వచ్చారు. కరువు ప్రాంతపు నీటివసరుల నిర్మాణం కోసం ప్లానింగ్ కమిషన్ రూ 5 కోట్లు అప్పు ఇచ్చింది. అది 1954-55 సంవత్సరాంతంలోగా ఖర్చు కావాలి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన 15 నెలలకు ఆ నిర్మాణాలన్నీ సప్లిమెంటరీ బడ్జెట్‌లోకి [illegible] నీటివసరుల నిర్మాణాలకు అన్నింటికీ శంకుస్థాపనలు జరిగాయి. అంగరాధోరణులు జరగలేదు. కృష్ణాబారాజ్ నిర్మాణం పనులు పూర్తయ్యేలోనే పాలేరు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభమయ్యాయి. అట్లాగే కర్నూలు కడప కాలవ పునర్నిర్మాణమూ, గోదావరి పెన్నానీ రోడ్డు వంతెనల నిర్మాణమూ సాగాలి. బరాజ్ నిర్మాణం ప్రాథమికదశలో ఉంది. కడప కర్నూలు కాలవపని ఇక ప్రారంభంకావాలి. అయితే ఇట్లాంటి నిర్మాణాలకు కావలసి వచ్చే యంత్రాల్ని కొనడానికి సప్లిమెంటరీ డిమాండ్లలో కొంత మొత్తం కేటాయించారు. వాస్తవానికి ఈ అంశం కూడా ఈ ఏటి బడ్జెట్‌లోనే ఉండాల్సింది. కేవలం ఈఏడు ఖర్చు తంగా కొనసాగించ సాధ్యమయ్యే నిర్మాణాలకోసమే, ఈసప్లిమెంటరీ డిమాండ్లను గవర్నర్ ప్రభుత్వం తయారు చేయగలిగారు.

ఆంధ్ర మంత్రివర్గం పోతూ పోతూ రామపాదసాగర పునః పరిశోధనకు రూ 93 వేలు మంజూరు చేసింది. ఈ చర్య చాలా హర్షించదగినదే. అదే మంత్రివర్గం ఇంకా ఉంటే, ఈ ధనాన్ని ఎక్కడ నుంచైనా సృష్టించ గలిగే వారేమో! అట్లాగే పదిరూపాయల శిస్తు మాఫీకి ప్రత్యామ్నాయంగా ఒకటిన్నరకోట్లు సంపాదించటానికి మరో ఇరువురుకూడా మంత్రివర్గ సమావేశాల్లో లభించి ఉండేదేమో! అటు పన్నుల విచారణ సంఘ సిఫార్సులూ, ఇటు రాష్ట్ర భూసంస్కరణల సంఘపు నివేదిక చూడకుండా, గవర్నర్ ఆర్థిక రంగంలో అఘాయిత్యాలకు ఒడిగట్టలేదు గదా. గవర్నర్ రాజకీయవాది కాడు. పరిపాలనకు సాధ్యాసాధ్యాల విచక్షణను జోడించక గవర్నర్‌కు తప్పదు.

ఇప్పటి ఆర్థిక స్థితి మూలాన్నే ఆదాయరంగంలో లోటు అంచనాను మించేటట్లు కనబడుతోంది. ఆదాయాభివృద్ధికి పోయిన మంత్రివర్గంకాని, శాసనసభగాని సమంజసమైన సూచన లేవీ చేయలేదు. ఇట్లాంటిస్థితిలో, ఎన్నికల ఖర్చు ఒకటి ముందు పెట్టుకొని; ఇంతకంటె గవర్నర్ చేయగలిగింది లేదు.

పార్లమెంటు సమావేశాలలో కోరం

కాంగ్రెస్ సభ్యుల బాధ్యతపై చీఫ్ విప్ లేఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 16: పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు సమావేశాలకు హాజరు కావటంపట్ల ఎక్కువ శ్రద్ధవహించాలనీ, అంతకంటే అల్పవిషయాలకు ప్రాధాన్య మిస్తూ రనేభావం ప్రజలలో కలగకుండా జాగ్రత్తపడాలనీ పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ చీఫ్‌విప్, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి అయిన సత్యనారాయణసిన్హా తమ పార్టీ సభ్యులకు ఒక లేఖ వ్రాశారు.

లోకసభ ప్రస్తుత సమావేశంలో అనేకసార్లు కోరం గంటకొట్టవలసి వచ్చిందనీ, దీనినిబట్టి సభ్యులు సభకు హాజరుకావటంపట్ల శ్రద్ధవహించ టం లేదని స్పష్టపడుతోందనీ, అప్పుడప్పుడు ఇతరులపై రాళ్లువేసే కష్టమైనపని చేయవలసిన పార్లమెంటు సభ్యులు నుండు ఇంటగెలిచి అన్నట్లు రచ్చగెలవబోవాలనీ, సభలో అత్యధికసంఖ్యాకులైన తమ మీదే కోరం తగ్గకుండా చూసేబాధ్యత ఎక్కువ వున్నదని గ్రహించాలనీ ఆయన ఆ లేఖలో కోరారు.

కృష్ణలో నీరు తగ్గుదల: అనకట్ట పైగా రాకపోకలు

మంగళగిరి, డిసెంబరు 14: కృష్ణా [illegible] తగ్గినందువల్ల [illegible] నీరు వద్ద కృష్ణా తీరం నుంచి వెళ్లవలసిన లారీలు, టాక్సీలు, బస్సులు [illegible]

కొత్త చూపు:



ఉత్తరప్రదేశ్ రాష్ట్రశాసనసభా కాంగ్రెస్ నాయకుడుగా పండిత గోవిందవల్లభ పంతుకు బదులు శ్రీ సంపూర్ణానంద్ ఎన్నికయారు. —నేషనల్ హెరాల్డు.

అదీ.... ఇదీ.... అన్నీ....

'మీకు విశాలాంధ్ర కావాలా? అయితే కాంగ్రెస్‌కు వోటు చేయండి'

అంటున్నారు అయ్యదేవర కాళేశ్వరరావుగారు.

"మీకు రాష్ట్రాభివృద్ధి కావాలా? అయితే కాంగ్రెస్‌కు వోటివ్వండి"

అంటున్నారు అల్లూరి సత్యనారాయణరాజుగారు.

"మీరు బలపడదల్చుకున్నారా? అయితే కాంగ్రెస్‌ను బలపర్చండి"

అంటున్నారు బెజవాడ గోపాలరెడ్డిగారు.

"మీకు రాజధాని కర్నూలులోనే వుండిపోవాలని వున్నదా? అయితే కాంగ్రెస్‌ను గెలిపించండి"

అంటున్నారు కల్లూరు సుబ్బారావుగారు.

"మీకు గవర్నరు పరిపాలనే బాగున్నదా? అయితే ఎవర్నీ గెలిపించకండి. గెలిపించదల్చుకుంటే అందర్నీ సమంగా గెల్పించండి"

ఇది "మూగజీవాల" నినాదం.

* * *

నినాదాలతో ఎన్నికలను గెల్చే కాలం పోయింది.

మంత్రాలకు చింతకాయలు రాలని కాలం పోయినట్లే.

నినాదాలకంటే వాదం కొన్నిసందర్భాల్లో బాగా పని చేయవచ్చును; మంత్రాలు పనిచేయనిచోట తంత్రాలు పనిచేసినట్లు.

ప్రతిపక్షాల వాదంలో కాంగ్రెస్ వారి నినాదాలు మునిగిపోతున్నవి.

నినాదంలో దానంవున్నట్లు, నినాదంలోనూ వాదంవున్నా, నినాదానికి ఆధారం వాదం గనుక, వాదం లేని నినాదం నిరుపయోగం.

అది తెల్సుకునే కల్లూరు సుబ్బారావుగారు పండికొండ - పందికొండలను కలిపి దిక్కులు పిక్కటిల్లే వాదాన్ని పృష్ఠించారు.

ఆ వాదానికి వారే ఆశ్చర్యపోయారు. పందికొండకు పందికొండను మూటబరనకు చేర్చిస్తే, ఇంతధ్వని ఎలా వచ్చిందా అనుకున్నారు...

"ఏదో ప్రాపకోసం ఏడిస్తే, ఇంతరణగోణధ్వని కావాలా?" అని శ్మశానాల నిలయమైన కృష్ణా-గోదావర్యోర్మధ్య దేశంలో ప్రశ్నించారు.

నాయకులు "నంది" అంటే ప్రజలూ 'నంది' అనే రోజులూ, నాయకులు "పంది" అంటే ప్రజలూ 'పంది' అనే రోజులూపోయినవని తుంగభద్రహిం ద్రిమధ్య కూర్చున్నంతకాలం తెలియదు!

అయినా నందికొండకంటే పందికొండ పవిత్రమైనదికదా! నంది శేవలం వాహనమాత్రమే. 'వరాహం' సాక్షాత్తు అవతారంగదా...

"అన్నమైతే నేమిరా, సున్నమైతే నేమిరా?" అన్నట్లు "నందికొండైతే నేం, పందికొండైతే నేం" అనుకొని ఆనందికొండనే ఇస్తాం అంటారు కల్లూరువారు.

కలు + ఊరు = కల్లూరు అయినందువల్ల హిందూపురం ఆశ్రమాధిపతికి, కొండముందు పందివున్నా, పందిముందు కొండున్నా, పందికంటే వాటి వెనుకవున్న కొండయే ముఖ్యం!

"మనం చేయుంటే నేం? చెవక కొండవున్నంతకాలం" అన్న మన పెద్దలు పోతేగాని కాంగ్రెస్‌వారికి ఈ ఎన్నికల్లో విజయం లభించదండీ సుబ్బారావుగారూ!

* * *

కమ్యూనిస్టు జండామీదవున్న పతాకం కాస్తా రాలిపోయింది!

ఇది రాసున్న ఎన్నికలకు శుభసూచకము అవుతుందో కాదో?

ఎన్నికల కొద్దిరోజులు బాయిదా పడగలవేమో అనేపరికి అందరికంటే అధికంగా సంతోషిస్తున్నారు కమ్యూనిస్టులు....

ఎన్నికలముందు పెండాపెగల పతాకం రాలిపోయింది, బాయిదా పడితే అసలు పెండానే వాలిపోవునేమో యని వారి భయమా?

కాదు. రాలిపోయింది పతాకం. [illegible] ఎలక్షన్లు. ఆ పతాకం తొక్కుచుక్క కానంతవరకూ రాగల ప్రమాదం ఏమీలేదు. పోగల ప్రమాదమూ లేదు.

"బానిసలకు పోయేది దాస్యశృంఖలాలేగా!"

వాటిలోని కొలికపూడి అయినపతకం రాలిపోయింది. ఇక దాస్యవిముక్తే. భావ, దేహదాస్య విముక్తి కిది శుభదినమయం.

విజయమో, పరిత్యాగమో అన్నట్లు, ప్రజాస్వామ్యమో, (ప్రజా) నియంతృత్వమో ఆంధ్రప్రజలు ఎన్నికల్లో దూకాలి. పతకత్రాపహీన శేత్రానికా లేక, అశోకచక్ర సహితపతాకానికా పట్టాభిషేకం?

పతకత్రహీనమైన ఆకాశాన్ని కోరుకుంటే అంధకార బంధురమే గదా లభించేది....

ఏబూరులో అయ్యదేవర ఉవాచ.

ఆంధ్రరాష్ట్రానికి సప్లిమెంటరీ డిమాండుల వివరాలు

వివిధ పద్దులక్రింద రు. 113 లక్షల వ్యయం

కర్నూలు, డిసెంబరు 16: 1954-55 సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రానికి గాను 13 వ తేదీన లోక్ సభలో ప్రతిపాదించబడిన సప్లిమెంటరీ డిమాండులు మొత్తం 113 లక్షల 80 వేల 7 వందల రూ॥లు. ఇందులో 99,10,700 ఆమోదించబడిన వ్యయం రూ. 14,70,000 ఇదివరకే పద్దులో చేర్చినవి. (ఈ వివరాలు పంగ్రహంగా ఇదివరకే ప్రకటించాం).

ఈ డిమాండ్లలో రెవెన్యూ పద్దుకింద ఈ క్రింది కార్యక్రమాలకు ఖర్చులు కేటాయించబడ్డాయి. నీటి పారుదల- రూ. 6,10,000 ఇందులో గోదావరి డెల్టాలో వాడడానికి 5 లక్షల రూ॥ల తో నుట్టితవ్వే యంత్రం కొనబడుతుంది. కృష్ణపెన్నా, దాని ఉపనదులపైన గేజ్ స్టేషన్ల నిర్మాణానికి 50 వేల రూ॥లు తుంగభద్ర ఎగువకాల్వ దర్యాప్తుకు 60 వేల రూ॥లు.

హైకోర్టు

న్యాయ నిర్వహణకై రూ.777000. హైకోర్టు జులైర్ నెలకొల్పబడినందువల్ల దీనివ్యయం 1954-55 బడ్జెట్ అంచనాలలో చేర్చబడలేదు. అందువల్ల ఈ ఖర్చులు తప్పనిసరి పద్దులలో (ఛార్జ్‌డ్ అకౌంట్) చేర్చబడ్డాయి.

పోలీసు

అనంతపురంలో పోలీసు శిక్షణకళాశాల నెలకొల్పడానికి 25 వేల రూ.లు కేటాయించబడింది.

విద్య

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తు ప్రారంభ వ్యయానికీ, పాలనపరి వ్యయానికీ కలిపి 7,50,100 రూ॥లు కేటాయించబడ్డాయి. ఇందులో 850 వేలు గ్రాంటుగానూ మిగతా 4 లక్షలూ అడ్వాన్సుగా పరిగణించబడుతుంది. ఈ అడ్వాన్సు మొత్తాన్ని అవసరమైతే తిరువాతి సర్దుబాటు చేసుకోవచ్చు. ఈ విశ్వవిద్యాలయానికి తిరుపతి దేవస్థానంవారు సాలినా 2½ లక్షలు ఇవ్వడానికి అరంభంలో ఒకేదఫా 6½ లక్షల రూ॥ల ఇవ్వడానికి అంగీకరించిన విషయం విదితమే.

ఢిల్లీలోని శంకర్స్ వారపత్రిక సంపాదకునకు 1954-55 సం॥ నుండి నెలకు 250 రూ॥ల గ్రాంటు. ఈ మొత్తాన్ని పొమ్మలపాటిలో కాగిన పిల్లలకు బహుమతులు ఇవ్వడానికి వినియోగిస్తారు.

పోతే జిల్లా పరిపాలనా వ్యవహారాలకు లాంఛనంగా 100 రూ॥ల చొప్పున గోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలోకొండజాతివారికి విలువిద్యపోటీలు పెట్టి బహుమతులు ఇవ్వడానికి 1050 రూ॥ల కేటాయించబడ్డాయి.

ఆరోగ్యం

ప్రజారోగ్య కార్యక్రమాలకు రు. 89,200 కేటాయించబడింది. రాష్ట్రానికి ప్రజారోగ్యశాఖక్రింద రెండు డివిజనులు ఏర్పాటు చేయబడ్డాయి. [illegible] ప్రధాన కార్యాలయాలు [illegible] విజయవాడలోనూ, మరొకటి కర్నూలులోనూ ఉంటాయి. మరి ఎనిమిది సబ్‌డివిజనులకు కార్యాలయాలు వాల్తేరు, కాకినాడ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, గుంటకల్లు, చిత్తూరులలో ఉంటాయి. పబ్లిక్ వర్క్సుశాఖ చీఫ్ ఇంజనీరు కార్యాలయాల సిబ్బందిని హెచ్చించడానికి కూడా కేటాయింపు జరిగింది. యీ కార్యక్రమాలకు సాలీనా అవగల వ్యయం 107 వేల రూ.లు 1954 లో మాత్రం 89,200 రూ. అవుతుందని అంచనా.

సివిల్ వర్క్సు పద్దుక్రింద 4 లక్షల రూ.ల అదనపుగ్రాంటు కోరబడింది. ఇందులో 2,45,000 రూ.ల ఖర్చుతో లేడీ ఆంప్‌హిల్ (స్త్రీల ట్రైనింగు కళాశాలకు భవనం నిర్మించబడుతుంది.

కడప జిల్లాలో పెన్నాతటదానిపై పెన్నాతటబద్ద ఒక వంతెన నిర్మించడానికి ఒక స్కీము మంజూరైంది. దీని నిర్మాణ వ్యయం 19,50,000 రూ.ల ప్రస్తుత సప్లిమెంటరీ డిమాండులో కోరబడిన మొత్తం ఈ సంవత్సరపు నిర్మాణం సాగించడానికే. రాష్ట్రంలో పబ్లిక్ వర్క్సు వర్కిల్ కార్యాలయాలు మూడే అయినందువల్ల, సందర్భప్రణాళిక కార్యక్రమాలవల్ల పని రెండు వర్కిల్ కార్యాలయాలు ఏర్పాటుచేయ నిర్ణయించబడింది. ఈ అదనపు కార్యాలయాలకీ, వాటి సిబ్బందికీ సాలీనా లక్షా 16 వేల రూ.లు ఖర్చు అవుతుంది. ఈ సారి డిమాండ్లలో కోరబడినసొమ్ము ఈ సంవత్సరపు ఖర్చులకు నిర్దేశించబడింది.

విద్యుచ్ఛక్తి

దీనికి 1,72,300 కోరబడింది. ఆంధ్రరాష్ట్రావతరణతో యేర్పడిన విద్యుచ్ఛక్తి శాఖకు అప్పట్లో కావలసిన సిబ్బంది తగినంత లేకపోయిందనీ ప్రధాన కార్యాలయానికీ అదనపు సిబ్బంది అవసరమనీ చీఫ్ ఇంజనీరు కోరినందువల్ల అదనపు సిబ్బంది నియామకం మంజూరైంది. దీనివల్ల సాలీనా అయే అదనపు ఖర్చు 8,80,485 రు.లు ఈసారి డిమాండులో కోరబడిన మొత్తం ఈ ఏటి ఖర్చులకు నిర్దేశించబడింది.

ప్రైవేటు పేర్కొన్న వివిధ శాఖలకార్యక్రమాలకు పెట్టుబడి పద్దులు ఈ విధంగా ఉన్నాయి.

నీటి పారుదల 64,50,100.

సివిల్ వర్క్సు-6,98,00 (ఇదివరకే పద్దులు చేర్చబడినవి), 8,88,000 (ఆమోదించబడిన ఖర్చు.)

విద్యుచ్ఛక్తి-రూ. 5,24800.

విద్యుచ్ఛక్తి వ్యయము రూ. 696000.

ఈ విధంగా పెట్టుబడి కాకుండ ఆమోదించబడిన మొత్తం 78,12,400 రూ.లు రెవెన్యూ కాతాలో విద్యుచ్ఛక్తి వ్యయం 77000 రూ.ల వరకు ఉంది. సభవారు ఆమోదించినది 20,98,800.

రెవెన్యూ కాతాకు పెట్టుబడి కాకుండా ఖర్చు వ్రాయబడిన విద్యుచ్ఛక్తి వ్యయం మొత్తం 14,70,000 సభవారి ఆమోదించబడిన వ్యయం 99,10,700.

"ఫ్రెంచి స్థావరాల విలీనం ఇప్పుడు కాదు"

స్థానిక ప్రజాభిప్రాయం ద్వారా భవిష్యత్తు నిర్ధారణ: లోక్ సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16: లోక్‌సభలో ఈ వేళ సప్లిమెంటరీ డిమాండ్లపై జరిగిన చర్చలో ప్రధాని పండిత నెహ్రూ కల్పించుకుని, ఫ్రెంచి స్థావరాల భవిష్యత్తు విషయమై ప్రభుత్వం ఇదివరలో ఇచ్చిన హామీలను పునరుద్ఘాటించారు. ఈ స్థావరాలు న్యాయశాస్త్ర రీత్యా భారత దేశానికి సంక్రమించిన తరువాత స్థానికులతో ఆలోచించిన మీదటనే లేదా వారి అభిప్రాయం పొందిన మీదటనే వాటి భవిష్యత్తు నిర్ణయమవుతుందని ఆయన ప్రకటించారు.

సభవారు ఈవేళ మొత్తం 18.97 కోట్ల రూపాయల సప్లిమెంటరీ డిమాండ్లను ఆమోదించారు. చర్చ సమాప్తం కాలేదు.

చర్చ

శ్రీమతి రేణు కౌచుక్రవర్తి చర్చ ప్రారంభిస్తూ ఇందివరకు ఫ్రెంచి స్థావరాలుగావుండిన భూభాగాల్లోత్వరలో ఎన్నికలు జరపాలని కోరారు.

శ్రీ థామస్ (కా. ముద్రాసు)వాణిజ్యశాఖ డిమాండ్లపై ప్రస్తావిస్తూ మిరియాలు, జీడిగుమిడిపప్పు మున్నగు సుగంధ ద్రవ్యాల ఎగుమతి విషయమై ప్రభుత్వం శ్రద్ధవహించడం లేదని అన్నారు. పసుకొంగ మార్కెట్లను స్థాపించాలని సూచించారు.

కాండిలీవులకు యిచ్చే ఋణాల మరతులను ఉదారం చేయాలని గిడ్వానీ కోరారు.

చక్కెర దిగుమతికిగాను అమూల్యమైన విదేశీయ మారకద్రవ్యమును దుబారాచేయకూడదని శ్రీ వి. బి. గాంధి సూచించారు.

శ్రీ పున్నూస్, గురుపాదస్వామి, శ్రీ ఆనందసంబియార్ గారలు ఫ్రెంచి స్థావరాల విషయమై ప్రస్తావించారు. ఫ్రెంచిస్థావరాల పరిస్థితులను మార్చడంలో జాగ్రత్తగా వుండాలని పున్నూస్ అన్నారు. పాత పరిపాలనా విధానమే యింకా అక్కడ పాటిస్తున్నదని గురుపాదస్వామి, వెంటనే ఎన్నికలకు పన్నాహం చెయ్యాలని సంబియారు కోరారు.

నెహ్రూ సమాధానం

విమర్శలకు ప్రధాని సమాధానమిస్తూ ఇలా అన్నారు: ఈ విదేశీయ స్థావరాలు మన పరిపాలనలోనికి వచ్చి 6 వారాలు మాత్రమే అయింది. తరువాత విచారణలు, అవి చేయాల్సి వచ్చింది. వాస్తవికమైన ఈ దత్తతను ఉభయ ప్రభుత్వాలూ ధృవపరిచిన తరువాత న్యాయశాస్త్ర రీత్యా అవి మనకు సంక్రమిస్తవి. ఫ్రెంచి పార్లమెంటును మనం తొందరపెట్ట వీలు లేదు. కాని వారు తొందరగానే పని జరిగేస్తారని విశ్వసిస్తున్నాను. ఎప్పుడు బట్టితే అప్పుడు మనం శర్తతీసుకో వచ్చునాని విచారణలు మున్నగునవి జరగాలి. ఇది సులభంకాదు. మనం చేయబోయేది రాజ్యాంగవిధాన సవరణ వంటి దవడంవల్ల పార్లమెంటుకు విషయాలమంతా నివేదించాలి.

న్యాయశాస్త్రసిద్ధమయిన సంక్రమణ యింకా జరగకపోవడంవల్ల ఈ భూభాగాలను వాటిదుట్టూవున్న జిల్లాలలో లీనంచేసి ప్రవేశపెట్టేవీలు లేదు. ఈ విషయమును తరువాత పార్లమెంటు నిర్ణయించవలసివున్నది.

నేను మూహేవంటి చిన్న ప్రదేశాలనుగూర్చి మాట్లాడడంలేదు. పుదుచ్చేరినిగూర్చి మాట్లాడుతున్నాను. ఆ నగరాన్ని ఫ్రెంచిభాషకు, సంస్కృతికి కేంద్రం చేయదలచాము. ఇట్టి కేంద్రంగానే దాన్ని వుండనివ్వడం మంచిది. కాని ఈ విషయాన్నిగూడా పార్లమెంటే నిర్ణయించవలసివున్నది.

ఈ భూభాగాల్లో ఎన్నికలు కొంతకాలం ఆగవలసివుంటుంది. ఎన్నికలు ఎప్పుడు జరుగుతవో నేను చెప్పలేను. రాజ్యాంగసవరణకు కొంతకాలం పట్టుతుంది. ఉపక్రమణశీలత సంబంధించిన విషయాలను ఫ్రెంచివారితో ఆలోచించి నిర్ణయించవలసివున్నది.

కష్టమ్సు అడ్డంకులు రద్దుకావలసివున్నవి. త్వరలో అవి రద్దవుతవని ఆశిస్తున్నాను. ప్రస్తుత చీఫ్ కమిషనరు గత కొలది నెలలనుండిమాత్రమే గాక అంతకు పూర్వంగూడా చాలా శ్లాఘనీయంగా వ్యవహరించాడు."

వర్క్ సెంటరీ డిమాండ్లపై యింకా పలువురు సభ్యులు మాట్లాడారు.

చర్చ సమాప్తంకాకపూర్వమే సభ వాయిదాపడింది.

జమీందారీల రద్దుకు పరిహారం

రాజ్యాంగ సవరణవిషయమై త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: రద్దుచేసే జమీందారీలకు పరిహారమివ్వడానికి రాజ్యాంగవిధానమును సవరించాలా? అనేవిషయమై ప్రభుత్వంవారు త్వరలో నిర్ణయంచేస్తారని, ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ అజిత ప్రసాద్ జైయిన్ ఈవేళ లోక్‌సభలో ప్రకటించారు.

జమీందారు కనీసం యింతభూమి కలిగివుండవచ్చునో నిర్ణయిస్తూ జమీందారీలను రద్దుచేయడానికి అధారభూతమైన సూత్రాలను ప్రభుత్వం నిర్ణయించలేదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జైయిన్ తెలియజేశారు.

దేశంలో గ్లయిడర్ల నిర్మాణం

దేశంలో గ్లయిడర్లను నిర్మించేమూడవను బెంగుళూరు హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు కంపెనీ విచారిస్తున్నదని రవాణాశాఖ డిప్యూటీమంత్రి సభవారికి తెలియజేశారు. దిగుమతి అయిన గ్లయిడరు ఖరీదు రూ 6 వేలు అయివుండగా దేశంలో నిర్మించిన గ్లయిడర్ ఖరీదు రూ 5 వేలుమాత్రమేనని ఆయన వెల్లడించారు.

దేశంలో ఇంకా రెండు గ్లయిడింగ్ కేంద్రాలను ప్రారంభించ ప్రభుత్వం సంకల్పిస్తున్నదని భగవత్ జా ఆజాద్ ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు. ఇప్పుడు న్యూఢిల్లీలో ఒకప్రయివేటు గ్లయిడింగ్ క్లబ్బు, పూనాలో ఒక ప్రభుత్వక్లబ్బు వున్నాయి.

విమానసర్వీసు విస్తరణ

శ్రీ రాజాబహద్దూర్ గిడ్వానీ ప్రశ్నకు సమాధానమిస్తూ 'హెరన్' అనే కొత్త రకపు విమానాలకు ఆర్డరుయిచ్చామనీ ఈ రకపు విమానాలురాగానే ఏ. ఆర్. విమాన రవాణాదారులను కలిపి పక్కమార్గాలలో విమానాలు నడపడం ప్రారంభమవుతుంది అని తెలిపారు.

'ఖర్చులకుగాను ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషనుకు 100 కి 4½ చొప్పున 50 లక్షల రూపాయలు మంజూరయింది. అదనపు 1958-59 నుండి రెండు సమవాయి దాలలో తీర్చాలి.' అని మరొకప్రశ్నకు సమాధానంగా రాజాబహద్దూర్ తెలిపారు.

కట్టెపెండలం పిండి ఎగుమతి

పదివేలటన్నుల కట్టెపెండలం పిండి, రెండువేల టన్నుల కట్టెపెండలం గంజి (స్టార్చి) ఎగుమతిని అనుమతించడం ప్రభుత్వం నిశ్చయించింది. ఈ రెండు దినుసుల ధరలు విపరీతంగా పడిపోకుండా చేయడానికి పద్యోపయోగపడే ఈ నిర్ణయం జరిగిందో అని ఆహార వ్యవసాయశాఖ డిప్యూటీమంత్రి కృష్ణప్ప సభవారికి తెలియజేశారు.

కట్టెపెండలం ధర కట్టెపెండలం నుండి తయారుచేసే వస్తువులధర విషయంగా తగ్గడంవల్ల అనేకులు దివాళా అయ్యేస్థితిలో వున్నారనీ, ధరలు తగ్గకుండా చూడాలనీ శ్రీ గోపాలరెడ్డి చెప్పగా ప్రభుత్వంవారు ఈ వస్తువుల ధరలను జాగ్రత్తగా కనిపెట్టి వుంటారనీ, ఉత్పత్తిదార్ల, వినియోగదార్ల మేను లాభాలను రక్షించడానికి తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని కృష్ణప్పగారు సమాధాన మిచ్చారు.

ఈ విషయాన్నిగూర్చి శ్రీ థామస్‌గారలు అప్పటివరకే ప్రకటనోటీసిచ్చారనిగూడా డిప్యూటీమంత్రి అన్నారు.

చక్కెర ఉత్పత్తి హెచ

నెలసరి జీతాల వారికి బోనసు

అవార్డు రద్దు: అప్పీలేట్ ట్రిబ్యునల్ తీర్పు

బొంబాయి, డిసెంబరు 16: నెలసరి జీతాలు తీసుకునే ఉద్యోగులను కూడా కార్మికులుగా పరిగణించి బోనసు ఇవ్వాలని పారిశ్రామిక ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డును నేడు కార్మిక అప్పీలేట్ ట్రిబ్యునల్ త్రోసి పుచ్చింది. ప్రతిపక్షి నిస్తుందడానికి అవసరమైనంత ప్రయత్నం కాకుండా, డబ్బు ప్రధానంగా దాచుకున్న వివిధ భాగస్తులను పునర్వ్యవస్థీకరించుకొని ఉద్యోగుల ప్రతిపక్షి నిస్తుందడం వల్ల పారిశ్రామిక ట్రిబ్యునల్ వారు తమ అధికార పరిధిని అతిక్రమించినట్లేనని, ఈ దృష్ట్యా, నెలసరి జీతాలు తీసుకునే ఉద్యోగులకు కార్మికులకు ఇచ్చే బోనసు ఇవ్వాలని వారు చెప్పిన తీర్పు చెల్లనేరదని అప్పీలేట్ ట్రిబ్యునల్ విశదపరచింది.

న్యాయమూర్తులు జేకే భాయ్, డి. ఇ. మూచెస్, కె. ఎస్. కౌంప్ బెల్-పూరీ గార్లు ఈ అంశంపై విచారణ జరిపి పై నిర్ణయం చేశారు.

జనరల్ మోటార్స్ (ఇండియా) సంస్థవారు ఈ సంవత్సరారంభంలో తమ కర్మాగారాలను మూసివేసిన సందర్భంలో, అప్పీలేట్ ట్రిబ్యునల్ తీర్పు (1952) ప్రకారం కార్మికులకు అరు నూపాల జీతం బోనసుగా ఇచ్చారు. నెలనెలా జీతాలు తీసుకునే ఉద్యోగులకు మాత్రం 1951 జనం॥ లో వారి చేసిన జీతం లెక్కకట్టి అందులో అరవైశాతం బోనసు ఇచ్చారు. అందుపై ముగ్గురు ఉద్యోగులు తాము మే నెజరుగిరీంటి అజ్మాయిషీ వ్యవహారాలు సాగించలేదు కాబట్టి, తమకు కూడా కార్మికులకిచ్చినట్లు బోనసు ఇవ్వబడాలని పారిశ్రామిక ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేశారు. ఆ ట్రిబ్యునల్ ఉద్యోగులను కూడా కార్మికులుగానే పరిగణించాలనీ, ఆ ప్రకారంగానికి బోనసు ఇవ్వాలనీ తీర్పు ఇచ్చారు.

దీనిపై కంపెనీ యజమానులు పెటుకున్న అప్పీలుపై విచారణ జరిపి, అప్పీళ్ళ న్యాయస్థానం పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పును త్రోసి పుచ్చింది. (పి. టి. ఐ.)

సర్దార్ పటేల్ వర్ధంతి

తల్లి సభలో ప్రముఖుల జోహార్లు

న్యూఢిల్లీ, డిసెం 15: ॥॥ శ॥ సర్దార్ వల్లభాయ్ పటేల్ పాంచభౌతిక సంవత్సరిక వర్ధంతి ఈరోజే యిక్కడ శ్రీ అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతన సమావేశపరిచిన సభలో ఆ తరువు రాజనీతి విశారదుడు, పటేలాయనకు అయిన సర్దారుకు పట్టాభి జాలంధర్, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ప్రముఖ పౌరులు జోహారులు అర్పించారు. సర్దార్ పటేల్ సమాధి వద్ద మిస్ మణిబెన్ పటేలు సభ నిర్వహించింది.

శ్రీ జాలంధర్, కార్మికశాఖమంత్రి లక్ష్మీబాయ్ దేశాయి, పార్లమెంటు సభ్యుడు గాడ్గిల్ సర్దారు గుణగణములను, స్థైర్యమును, దూరదృష్టి, నిజాయితీ, ధర్మనిర్వహణ పరత్వమును గురించి ప్రసంగించారు. ఆచార్య, శివాజీ, డాల్ హుసాన్, కర్నాల్ బాధిందజాలక పోయిన పని అయి సర్దార్ పటేల్ సాధించారనీ, ఆయన భారతదేశమును ఏకం చేసి, దానికి కొత్త రూపం యిచ్చారని గాడ్గిల్ అన్నారు.

ఈ ఉపన్యాసములు చెప్పినదానితో అధ్యక్షుడు అనంతశయనం ఏకీభవిస్తూ విచ్ఛిన్న ధోరణిని త్యజించి, ఆయన అడుగుజాడలలో నడవడమే ఆయనకు జోహారులు యివ్వడానికి ఉత్తర మార్గమని అన్నారు.

'ప్రజలు విద్యావంతులైతేనే ప్రజాస్వామ్యం పరిఢిల్లేది'

ఆంధ్ర జాతీయ సేవాసంఘ వార్షిక సభలో శ్రీ గోపాల రెడ్డిగారి ఉద్బోధ

ఏలూరు, డిసెంబరు 16: "స్వార్థపూరితమైన నేటి రోజులలో అక్కడక్కడా, తోటి మానవుల అభివృద్ధి కోసం స్వార్థరహితంగా కృషి చేసే సంస్థలు కొన్ని పనిచేయాలంటే సమాజానికి తగిన చేయూత యివ్వాలి. ఈ సేవ విద్యా విషయమైనదైతే మరింత ప్రాధాన్యం యివ్వాలి. విద్య వల్ల నే దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రజలు విద్యావంతులైనప్పుడే ప్రజాస్వామ్యం నిజమైనబలం సంపాదించుకుంటుంది. విద్య ప్రజాస్వామిక జీవనానికి పునాది" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు బెజవాడ గోపాల రెడ్డిగారు ఇక్కడ స్పష్టీకరించారు.

"మన జాతీయ ప్రభుత్వంలో ప్రజలే స్వయంపరిపాలనం అలవర్చుకోవాలి. ప్రభుత్వమే అన్ని పనులూ చేయాలని కోరకూడదు. విద్యావ్యాప్తి విషయంలో అంతే. ప్రభుత్వం ఎంతచేసినా, ప్రజలు కృషిజరగాలి. ఈ విషయాన్ని గ్రహించి, దండులూరు ప్రాంతంలో వయోజనులూ, యువజనులూ విద్యావ్యాప్తికి యెక్కువగా కృషిచేస్తున్న జాతీయ సేవాసంఘాన్ని అభినందిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కలూరి బంధ్రమాళిగారు ఆంధ్ర జాతీయ సేవాసంఘ తృతీయ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

ఈ వార్షికోత్సవం యీ నెల 12 వ తేదీన యువజన సంఘ భవనంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. వేలకొలది పౌరులు హాజరయ్యారు.

సంఘం కార్యదర్శి కొల్లిపర లక్ష్మీనారాయణగారు వార్షిక నివేదిక చదివినా, గత 5 సంవత్సరాల నుండీ సంఘం చేసిన పోరాటం, కనీసకూలి ఉద్యమం, నిర్బంధప్రాథమికవిద్య, వయోజనవిద్యా ప్రచారం మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తూందనీ, యిందు నిమిత్తం పాటలు, బహుమతులివ్వడం జరిపిస్తూందనీ వివరించారు.

రాష్ట్రంలో 1860 వయోజన విద్యా కేంద్రాలు ప్రభుత్వంనడిపినూ 4లక్షలు ఖర్చు చేస్తున్నా, అనేక కేంద్రాలు సరిగా నిర్వహింపబడనందువల్ల సొమ్ములో అధికభాగం వృథాఅవుతోందన్నారు. 10 నుండి 14 సం॥ వయస్సుగల, పగలుస్కూళ్ళలో విద్యాభ్యాసం చేసే అవకాశంలేని, చేలలోనీ విద్యార్థులను రాత్రిపాఠశాలలలో చదువుకొని, ఎనిమిదవతరగతి పరీక్షకువెళ్ళే అవకాశంకల్పించవలసిన ఆవశ్యకతను గురించి వివరించారు.

అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారు దేశంలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడినతరువాతి విద్యావ్యాప్తి చాలా అధికమైందనీ, విద్యావిధి 1938లో 2.60 కోట్లు ఖర్చుఅయ్యేదనీ, 1953 కు ఈ ఖర్చు 13½ కోట్లకు హెచ్చిందనీ, 1946 లో మద్రాసు రాష్ట్రంలో 82 వేలమంది ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరుకాగా 1954 లో లక్షమంది హాజరయ్యారనీ, ఈ లక్షలో ఆంధ్రలో 45 వేలమంది హాజరయ్యారనీ అన్నారు. జరిగిన కృషి గమనింపదగిందైనా, జరగవలసినకృషి, దేశంలోని అవిద్యచూసే దీన్ని తొలగించగలరూ అన్నంతగా ఉన్నదన్నారు.

విద్య ముఖ్యమైనా, ప్రజలలో క్రమశిక్షణ అంతకన్నా ముఖ్యమనీ, ఈ విషయంలో ముఖ్యంగా మనం యితర దేశాలనుండి నేర్చుకోవలసి ఉన్నదనీ, ఈ విషయం మన ప్రధాని నెహ్రూ తివిధమైనా కృషులవల్ల గ్రహించారని జవహర్‌లాల్ గోపాలరెడ్డిగారన్నారు.

కీ. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, జి. ఎ. కృష్ణమూర్తి, మాగంటి సీతారామదాసుగారు ప్రసంగించారు.

అనంతరం శ్రీ మాగంటి సీతారామదాసుగారు సంఘాన్ని గౌరవాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

తీర్మానాలు

పథివారీకింది తీర్మానాలు అంగీకరించారు. పగటిపని బడికి హాజరు కాలేనట్టి 10 నుండి 14 సంవత్సరాల వయస్సుగల బాలురకు రాత్రిపని నిర్బంధ విద్య ఎనిమిదవతరగతి పరీక్షకు నేర్చే అవకాశం కలుగచేయు మానవరు విద్యావిధానాన్ని ప్రభుత్వం చట్టరీత్యా అమలు జరిపించవలసిందిగానూ, యిట్టి నిర్బంధ విద్యా విధానాన్ని ప్రస్తుతం పరీక్షార్థం రాష్ట్రం మొత్తంమీద ఒక ఫీర్కాలోనూ మాత్రమే అన్ని గ్రామాదులకు జవాబాధ్యతనుట్టి ప్రత్యేకస్కూళ్లు ఏర్పాటుచేయునూ, పదరు ఫీర్కాలలో ఒక ప్రత్యేక పంచాయితీద్వారా పైవిధానమునూ, మధ్యాన్నభోజనం పాడిపంటలు, ప్రజాసహకారమునుగురించి ప్రచారము చేయుటకునూ తగినఏర్పాటులను వెంటనే చేయవలసిందిగా ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

నిర్బంధరాత్రి విద్యా విధానమును సక్రమంగా అమలు జరుపుటకు గ్రామస్థులతో జిల్లా విద్యాధికారిచే నియమింపబడిన అజమాయిషీ సంఘములు ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ మరొ తీర్మానాన్నిచేశారు.

నిర్బంధరాత్రి స్కూళ్ళవిద్యార్థులను యజమానులు రాత్రి 7 గంటలకు నౌకరీనుంచి విడలివేయునట్లు శాసనం చేయవలసినదిగా ప్రభుత్వమును కోరారు. (స్వ: వి.)

కొబ్బరి మొక్కల పెంపకం ప్రణాళిక

56 వరకూ పొడిగింపు

కర్నూలు, డిసెంబర్ 16: ఆంధ్ర రాష్ట్రంలో కొబ్బరి మొక్కల పెంపకం ప్రణాళికను 1956 ఏప్రిల్ వరకు కొనసాగించడానికి యూనియన్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు అయ్యే 80E00 రూ.లు ఖర్చునూ మంజూరు చేసింది.

కేంద్రప్రభుత్వ గ్రాంటు స్వీకరించి ఆంధ్ర ప్రభుత్వం, సామర్లకోట, అనకాపల్లి, మార్టేరులలో కొబ్బరి మొక్కల కేంద్రాలను 1956 మార్చి 31 వరకు కొనసాగించుటకు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసినమొత్తానికి అదనంగా 23500 రూ.లకు రాష్ట్ర ప్రభుత్వంకూడా ఖర్చుచేసింది.

గార్లేయపురం సంఘటనలు

కర్నూలు, డిసెంబరు 16: కర్నూలు జిల్లా యువజన కాంగ్రెసు సమావేశం ఆర్. వి. శేషాద్రిగారి అధ్యక్షతన జరిగింది. ఈ నెల 11 వ తేదీన గార్లేయపురంలో కాలువలకు కారణమైన కమ్యూనిస్టుల దౌర్జన్యదుర్మార్గాలను ఖండిస్తూ తీర్మానించారు.

నిచ్చెయెన్నికలలో ప్రజాస్వామిక పక్షాలు కమ్యూనిస్టులను ఓడించి గెలుపొందాలని శేషాద్రిగారు తమ ప్రసంగంలో అన్నారు. శ్రీయుతులు జి. వాసప్ప, ఎమ్. పి. సుధాకర్ గారలు కూడా ప్రసంగించారు.

కాంగ్రెసు తిరుపున ఎన్నికల ప్రచారం సాగించడానికి ఈక్రింది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారు: శ్రీ ఆర్. వి. శేషాద్రి, ఎమ్. పి. సుధాకర్, జి. వాసప్ప, సి. ఎమ్. రామచంద్రయ్య, సి. వి. శ్రీరాములు వర్మ, డి. రామకృష్ణారెడ్డి, జి. సి. సుబ్బారెడ్డి, వి. నరసింహంగారలు.

ఆంధ్ర ఎన్నికలఖర్చు 30 లక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16: ఆంధ్ర రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికలకు 80 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నట్లు న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ పటస్కర్ ఈ వేళ లోక్ సభలో శ్రీ సి. ఆర్. చౌదరి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారు.

కర్మాగారాలలో విదేశీ ఇంజనీర్లకు ప్రాధాన్యం

దేశీయ సాంకేతిక నిపుణులకు నిరుత్సాహ హేతువని శ్రీ విశ్వేశ్వరయ్యగారి విమర్శ

పూనా, డిసెంబరు 16: మన దేశంలో పారిశ్రామిక కర్మాగారాలు చెలరేగేందుకు అవసరమైన దేశీయ నిపుణులను ఆహ్వానిస్తూ వుండటంవల్ల దేశాభివృద్ధి కార్యక్రమాలకు దక్కగా వినియోగమయే సొమ్ము ఎంతో వృథాకావటమే కాక, ఈ పనులలో నిపుణులైన స్వదేశీయులకు తమ తెలివితేటలు చూపించే అవకాశము, వాటిని వృద్ధిచేసుకొనే అవకాశములేకుండాకూడా పోతున్నవని ప్రసిద్ధి పారిశ్రామిక వేత్త మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు అన్నారు.

పూనా ఇంజనీరింగ్ కాలేజ శతాబ్ది ఉత్సవం నేడు ప్రారంభమయింది. ఈ ఉత్సవానికి విశ్వేశ్వరయ్యగారు ప్రారంభోత్సవం జరుపవలసిందిగా కోరినందుకు వారు రాలేదు. ప్రసంగంమాత్రం వ్రాసి పంపారు. విశ్వేశ్వరయ్యగారు ఈ కాలేజులోనే 1884లో ఇంజనీరింగ్ పట్టంపొందారు. అప్పుడు ఆయన ప్రథమతరగతిలో ఉత్తీర్ణులయారు. ఈ కాలేజీలో చదివినవారిలో ఇంకా జీవించివున్న అందరిలోనూ విశ్వేశ్వరయ్యగారే పెద్దలు.

విశ్వేశ్వరయ్యగారి ప్రసంగం ఈ విధంగా వుంది: తెలివిగలవారు, సమర్థులు అయినవారు మనదేశంలో వున్నారు. సాంకేతికనిపుణులు అన్న వర్గంలోకి వారు రాకపోయినా వారికి కావలసింది పని చేయటానికి అవకాశం, పెద్ద పెద్ద పరిశ్రమలలో పనిచేయటం ద్వారా అనుభవంగడించే అవకాశం వారికి కల్పించటమే దేశంలో వ్యాపారశాలల పెంపొందటానికి మంచి మార్గం. ఇప్పుడు మనం ప్రపంచంలో అన్ని దేశాలనుంచీ యంత్రసామగ్రిని విస్తారంగా తెప్పించుకొంటున్నాము. ఇందులో అనేక రకాల సామగ్రివుంది. ఇందుకు కోట్లకొలది సొమ్ము ఖర్చు అవుతుంది. వీటిని మనదేశంలోనే తయారుచేసుకొంటే ఈ డబ్బు అంతా దేశాభివృద్ధికి వినియోగించుకోవచ్చు. అయితే ఇందుకు వీటిని తయారుచేసే విధం మనకు తెలియాలి. అది తెలిసే పనిచేసుకోవటం ముఖ్యం, ఉక్కు, మోటారుకార్లు, విమానాలు తయారుచేసుకోవటం ముఖ్యాతి ముఖ్యమైన విషయం. మనకున్న అంగబలాన్ని మరింత సరిగ్గా వినియోగించుకోవటం ఈ వాడు చాలా అవసరమైనది. కృతిదిద్దను కూడా, మిగతా విద్యలలోనే, మూడు స్థాయిలలో బోధించే ఏర్పాటు చేయాలి. ఒకటి-ఉన్నతస్థాయి సాంకేతికవిద్య. ఈ స్థాయి నిపుణులు పెద్దపరిశ్రమల అభివృద్ధిని సాధించటానికి చాలా అవసరం. వీరు డిగ్రీలు పొందినవారయినాగానీ, బాగా చదువుకొన్న వారైనాగానీ, విస్తారం అనుభవం గలవారైనాగానీ వుండాలి. రెండు-ఫోర్మన్, మేనేజర్లు పనిచేయగల ద్వితీయస్థాయి సాంకేతికజ్ఞులు పరిశ్రమలు సక్రమంగా పెంపొందినప్పుడు సాలీనా ఈ శిక్షణ పొందేవారు వేల సంఖ్యలో అవసరమవుతారు. మూడు-ప్రతి బస్తీలోనూ, పల్లెలోనూ వడ్రంగం, కమ్మరం, కూలీలు వ్యాపార మార్గాలు మొదలైనవి నేర్చే ఏర్పాట్లుండాలి.

ఉత్పత్తికి సంబంధించిన అన్ని శాఖలలోనూ కౌశలం, పామర్థ్యం మూసేందుకు పోటీలు పెట్టి ప్రోత్సహించాలి. ఇది చాలా ముఖ్యం. పంచవర్ష ప్రణాళికకు తోడు ఏడాది ఏడాదికి ఒకప్రణాళిక వేసుకోవాలి. అప్పుడు పరిశీలన బాగా చేసుకోవటానికి వీలుంటుంది. లోపాలు కనిపించినప్పుడు అంటే అనుకొన్నపని అనుకొన్న కాలంలోగా జరగకపోతే అందుకు బాధ్యులయినవారిని, కృతనిశ్చయంతో జనిచేయనట్లు తేలినవారిని వెంటనే తొలగించటమే పనులు సక్రమంగా జరగటానికి మార్గం.

మనకు కావలసినంతమంది జనం వున్నారు. వారికి విద్య, శిక్షణ కొరవడినాయి. ఇంజనీరింగ్ పండ్లలు వాడే కర్మాగారం అని నిర్వర్తించి ఉన్న సంపదలకు తగినట్లుగా వాటిని వినియోగానికి తీసుకురావచ్చేందుకు కలసిన వారి సంఖ్య సముద్రంనిప్పుడు కొంత అభివృద్ధి జరిగినట్లే. ప్రజలు భవిష్యత్తు విషయమై ఆశావహులు కావటానికి అదే తోడ్పడుతుంది.

సంస్థాన అధీశుల భరణాలు

రాష్ట్రాల అభివృద్ధికి వినియోగం

కొందరి ఆమోదం: నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17: వారికి ఇస్తున్న ప్రివీ పర్సులలో కొంతభాగాన్ని, వారి వారి రాష్ట్రాలలో అభివృద్ధి కార్యక్రమాలకుగాను వినియోగం చేసే బాగుంటుందని తాను చేసిన సూచనను కొంతమంది మాజీ సంస్థానాధీశులు ఆమోదించినటు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్ సభకు తెలియజేశారు.

ఈ సంస్థానాధీశుల్లో చాలామంది జాతీయ ప్రణాళిక ఋణానికిగూడా ఉదారంగా విరాళాలు ఇచ్చినటు గూడా ఆయన తెలియజేశారు.

ఈ విషయాలనుగురించి పత్రికలు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ అన్ని విషయాలను గురించి ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని, అందువల్ల ఈ విషయం అందుకు సంబంధించిన సంగతులను బయటపెట్టడం భాగ్యంకాదని ప్రధాన మంత్రి తెలియజేశారు. ఈ ప్రివీపర్సులక్రింద ఏటా 5 కోట్ల 40 లక్షల రూపాయలను ఈమాజీ సంస్థానాధీశులకు ప్రభుత్వం చెల్లిస్తున్నదని చెప్పారు.

కొందరు పత్రికలు ప్రధానమంత్రిని మీరు వీరిని ఈ ఉత్తరాల్లో తమ భరణాల్లో కొంత కాత్తిని చొప్పవలసుకోమన్నారా; లేక ఇంకా ఏమన్నా పద్ధతిని సూచించారా అని అడిగారు. దీనికి సమాధానమిస్తూ తాను అనేక పద్ధతులను సూచించానని, అందులో ఈ పర్సెంటేజి, కోతపద్ధతి గూడా ఉన్నదని, అయితే ఈ పర్సెంటేజీకోతమ తక్కువగానికి తక్కువగానూ, ఎక్కువవారికి ఎక్కువగానూ ఏర్పాటుచేస్తూ త్రాకాలని ప్రధాన మంత్రి వివరించేశారు.

అయితే ఈ ఇచ్చేడబ్బును వారుదానంగా ఇస్తారా? అప్పుగా ఇస్తారా? అని ఇంకో ప్రశ్న వచ్చింది. దానంగానే ఇస్తున్నారని నెహ్రూ సమాధానం చెప్పారు.

పాఠశాల విద్యా సంవత్సరం

కర్నూలు, డిసెంబరు 17: పాఠశాలల్లో జీతాలు ఏడాదికి రెండుసార్లు కట్టేలాగ పాఠశాల విద్యాసంవత్సరాన్ని ఆంధ్రప్రభుత్వం విభజించింది. తదనుగుణంగా మద్రాసు విద్యానిబంధనలను సవరించింది.

మొదటిసారిఅనగా మొదటి "టరం" స్కూలు తెరచినప్పటినుంచి డిసెంబరు 31 వరకున్ను, రెండవ "టరం" జనవరి 2 నుంచి వేసవిసెలవల ప్రారంభంవరకున్ను, వుంటుంది.

ఆంధ్రకోస్తాజిల్లాలలో వర్షం

పూనా, డిసెంబరు 17: డిసెంబరు 18 నాడు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, వరంగల్, కరీంనగర్ జిల్లాలలోను, కొన్ని రాయలసీమ ప్రాంతాల్లోనూ వర్షం ఉంటుంది. కోస్తా ఆంధ్రజిల్లాల్లో రాత్రివేళల చలి ఎక్కువగనుతుంది.

ప్రాన్సుకు రష్యా హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

విషయమై ఫ్రెంచి పార్లమెంటు సోమవారం చర్చ ప్రారంభిందనున్నది. అందుకని ఆ పార్లమెంటు మనస్సు మార్చి పశ్చిమ జర్మనీకు రష్యా ఇప్పుడే హెచ్చరిక చేసిందని పార్లమెంటరీ వర్గాలవారన్నారు. అయితే ఇందులో ఒక తిరుగుడువుంది. ఏమిటంటే రష్యా ఫ్రాన్సుల ఈ ఒడంబడికను వీటిలో ఏ దేశంగానీ రద్దుచేయ దలచేట్లయితే ఒక ఏడాది ముందే ఆ విషయం తెలపాలని ఒడంబడికలో ఒక నిబంధన వుంది. కాబట్టి రష్యా ఇప్పుడే నిరసించటం మొదలుపెట్టినా ఈ ఒడంబడిక మరి 12 నెలలు అమలుకలగాని రద్దుకాదు.

టిటెన్షన్ చట్టసవరణ బిల్లుపై రాజ్యసభ చర్చ

అరాచక శక్తులను ప్రోత్సహించే పార్టీలు పోలేదని హోంమంత్రి కట్జూ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 16: రాజ్యసభలో నేడు ప్రివెంటివ్ డిటెన్షన్ (నిరోధ) బిల్లునుగురించి చర్చ ప్రారంభం అయింది మొదలు, ప్రతిపక్షులగోలతో కొనసాగింది. దీన్ని లోక్ సభ ఆమోదించిన విధంగా నేడు రాజ్యసభలో హోంమంత్రి ప్రతిపాదించారు. ఈ చట్టం జీవితాన్ని మూడు సంవత్సరాలు పొడిగించాలని ఆయన సభవారిని కోరారు. ఇది కాశ్మీర్‌కు అనువర్తించదు.

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ హోంమంత్రి దేశంలో ఇంకా దౌర్జన్యాన్ని పరిసున్న పార్టీలు, ప్రజలను అరాచకంగా వ్యవహరించవలసిందిగా ప్రోత్సహించాలనుకుంటున్నవి పార్టీలు ఇంకా వున్నాయి గనుక ఈ బిల్లు అవసరం అవుతుందని పేర్కొన్నారు, ఏదో అశాంతిరహిత ఏర్పడాలి. అప్పుడు ఇట్టి చట్టాన్ని చెయ్యాలి అని పార్లమెంటు వూరుకోకూడదు. ప్రభుత్వంవారు దీన్ని జాగ్రత్తగాను, ఔచిత్యవంతంగాను వాడుతున్నారు. ప్రతిసంవత్సరం దీనిక్రింద జరిగిన నిర్బంధాలను గురించి విచారణ జరిపించడానికి గూడా ప్రభుత్వంవారు సిద్ధంగా వున్నారు అన్నారు.

అనంతరం చర్చ ప్రారంభిమైంది. పూర్వంయెట్లాజరిగిందో ఇప్పుడుఅట్లా జరిగింది. కమ్యూనిస్టు భూపోరాటాన్ని ప్రభుత్వం ఈచట్టాన్ని రాజకీయ ప్రయోజనమైన విచక్షణ ఎరుగకుండా ప్రయోగించిందని, ఈ చట్టాన్ని ప్రభుత్వం రాజ్యంధ్రదతిరోధంగాక, స్వంత భద్రతకోసం వినియోగించుకున్నదని ఈ సన్నివేశం తెలియజేస్తుంది. శ్రీ వెంకటరామన్, శ్రీ ఆర్కార్ హుస్సేన్ (ఇద్దరు కాంగ్రెస్)లు కూడా మాట్లాడుతూ నిరోధప్రభుత్వాలకు ఏజంట్లుగా పనిచేసే కమ్యూనిస్టుపార్టీవారి చర్యలవల్లనే ఈచట్టం అవసరం కలుగుతున్నదన్నారు. ఈ కమ్యూనిస్టుపార్టీ ఈదేశంలో చేస్తున్న పనులకంటే పనులకు ఇతరదేశాలు మరణశిక్షలు, విధిస్తున్నారు. ఉరిస్తంభాలు ఎక్కిస్తున్నారు. కాని ఒక్క ఇండియాలోనే మాత్రమే అట్టి నిర్బంధంతో వదిలిపోతున్నది. అదిగూడా ఒక్క సంవత్సరంమాత్రమే వుంటున్నది. మరి వారి కుటుంబాలకు జీవనభృతినిగూడా ఇస్తున్నారు అన్నారు.

పి.ఎస్.సి పక్షీయుడైన శ్రీద్వివేదీ మాట్లాడుతూ హోంమంత్రిని ఈబిల్లును వదులుకోవలసిందని కోరారు. దేశంలో వయోజనులకు ఓటింగు హక్కు ఇచ్చి, ఎన్నికలు అప్పీ పెడుతున్నందువల్ల, కమ్యూనిస్టులు దౌర్జన్యాలతో పనిచేసే అవకాశం లోపించిపోతుందని, ఇప్పుడు ఈబిల్లును వదలివేసి, ప్రభుత్వం ధైర్యాన్ని చూపిస్తే, రహస్యంగా దేశంలో పనిచేసేవాళ్ళ ఆటలుగూడా కడతాయని ఆయనఅన్నారు.

శ్రీ హెచ్. డి. రాజా ప్రివెంటివ్ డిటెన్షన్‌ను అధికారంలో వున్నవాళ్ళంతా వాడుతూనే వుంటారని పూర్వం ట్రిటిషువాళ్లు, ఇప్పుడు కాంగ్రెస్ వారు, తిరుగుబాటుచిలో పి. ఎస్. పి వారు అంతా దీన్ని ప్రయోగిస్తూనే వున్నారని ఉపపతులు చూపించారు.

ఈ చట్టం క్రింద ఇద్దరు కాంగ్రెస్ వారినిగూడా ప్రభుత్వం నిర్బంధించింది. దీన్ని ఉదాహరించి ప్రభుత్వం వారు విచక్షణ లేకుండా దేశంలోపలే దీన్ని వినియోగిస్తున్నారని, ఏ రాజకీయపక్షంమీదగాని, లేక, తమ అధికారాన్ని నిల్చుకోడంకోసంగాని ప్రయోగించడం లేదని వాదించారు. ఈ దేశంలో శాంతి భద్రతలను కాపాడడం కోసమే ఈ చట్టం ఉపయోగించబడుతున్నది. దేశం అభివృద్ధి చెందాలంటే శాంతి భద్రతలు ముఖ్యంగా అవసరం అన్నారు.

రేపు రాజ్యసభవారు అనధికారపు బిల్లులనుగూర్చి చర్చిస్తారు. అవనిపూర్తి అయిన తర్వాత తిరిగి ఈ ప్రివెంటివ్ డిటెన్షన్ వ్యవహారాన్ని గూర్చి చర్చ కొనసాగుతుంది.

ఇవ్వాళ్ళ ఈ బిల్లునుగూర్చి చర్చ ప్రారంభించకొనగానే కమ్యూనిస్టు శ్రీ భూపేష్‌గుప్తా, హోంమంత్రి ప్రసంగాన్ని పొగనివ్వక గల్లంతు చెయ్యటం పెట్టారు. అప్పుడు సభాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ కల్పించుకొని శ్రీగుప్తాను మందలించారు. నువ్వు బయట ఎట్లా సభ్యత్వాన్ని ప్రదర్శించు, ఈసభలోనూ అట్లా సభ్యత్వాన్ని వ్యవహరించడం నుంచిది అన్నారు.

హౌరా పోలీసుల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం నేటి ఉదయాన్నే మిలటరీ సహాయంతో అరెస్టు చేసింది అని గూడా ఆయన తెలియజేశారు. రాత్రే॥ బెంగాలు ప్రభుత్వం ఇందుకుగాను మిలటరీ సహాయాన్ని కోరింది. ఉదయాన్న ఆసహాయం రాగా, ఈ అరెస్టులు కొనసాగించింది. ఈఅరెస్టులను సివిల్ పోలీసులే, మిలటరీవారి అండతో చేశారు. రాత్రి ఒంటిగంటకు ఈఅరెస్టులు ప్రారంభం అయినాయి. తెల్లవారు జామున రక్షిత పూర్తిఅయిపోయినాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోవుంది అని గూడా ఈసందర్భంలో హోంమంత్రి వివరించారు.

కలకత్తాలోని ఈవాళ్లు సందలమందినిగాక, ఇతర ప్రదేశాల్లో ఇంకా 100 మందిని గూడా అరెస్టుచేశారు. ఈ అరెస్టులకు మిలటరీ సహాయం అక్కరలేక పోయింది. ఇందులో ఎక్కడా సంఘటనలు జరగలేదు.

పోలీసుల నిరాహార దీక్షనుగురించి మాట్లాడుతూ బారక్‌పూర్‌లోను, హౌరాలోను నిరాహార దీక్షపరులు, అదీక్షను మానివేశారని, ప్రస్తుతం ఆహారాన్ని గ్రహిస్తున్నారని హోంమంత్రి విల్లడిచేశారు.

బినాకా టూత్‌పేస్టును ఎందుకు వాడవలయును?

ఎందుకంటే అది మీ నోరును,

అంత తాజాగా వలె,

మీ పన్నులను అంత తెల్లగా వలె,

దృఢంగా వలె, ఉంచును.

మీరూ మీ బిడ్డలు కూడా, దాని, సున్నితమైన సువాసనను అది కలిగించు సంపూర్ణ పన్నుల భద్రతను ఇష్టపడతారు.

బినాకా రోజ్, లేక క్లారోఫిల్‌తో కూడిన బినాకా గ్రీన్, వాడండి.

BINACA

నాణ్యమైన సీబా టూత్‌పేస్టు.

ప్రతి బినాకా ట్యూబులో ఒక అందమైన రంగుల ట్రాన్సుఫర్ వుంటుంది. ఇది చైనా, ఫర్నిచరు, అద్దాలు, గోడలు అలంకరించడానికి అదర్శంగా వుంటుంది.

తెలంగాణాలో ప్రతి జిల్లాకు ఒక కళాశాల

ఏర్పాటు చేయవలసిందని వరంగల్ విద్యార్థి మహాసభ తీర్మానం

వరంగల్లు, డిసెంబరు 13. వరంగల్లు జిల్లా విద్యార్థి మహాసభకు ప్రతినిధులుగా ఎన్నుకోబడి, జనగాం, పరకాల, మానుకోట హైస్కూళ్ల నుండిన్నీ, ఫారిక హైస్కూళ్ల నుండిన్ని వచ్చిన 50 మంది వరంగల్లు కళాశాల ఉపన్యాసకులు యం. యల్. నరసింహారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై యీక్రింది తీర్మానాలు చేశారు.

వరంగల్లు కళాశాలను డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చేయాలి. తెలంగాణాలో జిల్లాకొక కళాశాల ఏర్పాటు చేయాలి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రస్తుత స్థితికి ఎట్టిమార్పు తేరాదు; విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ ఏర్పరచవలె.

నిజామాబాద్ జిల్లా విద్యార్థి సంఘ కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. యీ క్రింది వారు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు:- పి. వసంత రావుగారు (వరంగల్లు కళాశాల) ఉపాధ్యక్షులు:- కె. కృష్ణార

కృత్రిమ శుక్ర సంపర్కంవల్ల సంతతి "భార్యాభర్తలమధ్యనే చట్టబద్ధం"

షికాగో, డిసెంబరు 15: కృత్రిమ శుక్రసంపర్కమనేది భార్యాభర్తల మధ్య జరిగినప్పుడు తప్పితే, అన్యుల మధ్య జరిగినప్పుడు చటబిరుద్ధమవుతుందని ఇలినాయిస్ కోర్టు న్యాయమూర్తి గోర్మన్ పేడెక్కడ నిర్ణయించారు. తల్లియొక్క న్యాయమయిన భర్తవలన కాకుండా, అన్యులవల్ల కృత్రిమసంపర్కాన జనించినపిల్లలు అధర్మసంతానంగా పరిగణించాలని ఆయన తీర్పిచ్చారు.

"భర్త అనుమతితో కానీ, అనుమతి లేకుండానూ, కృత్రిమసంపర్కం భార్య జరపటమన్నది, వ్యభిచారమే అవుతుంది. తద్వారా పుట్టినపిల్లలు వివాహబంధపలితంగా పుట్టినవారు కానందువల్ల అధర్మసంతానమే అవుతారు. ఆ పిల్లలమీద ఆ 'తండ్రి'కి-అంటే వాళ్లతల్లి భర్తకు - ఎటువంటి హక్కు ఉండదు."

మేరీ డార్న్ బాస్ అనే స్త్రీ తెచ్చిన విడాకులదావాలో ఈ తీర్పింగ్ ఇవ్వబడ్డది.

తిరుకుమారుడు ఒక అన్యపురుషుడి కృత్రిమసంపర్కంవల్ల జనించాడనీ, అతడిబాధ్యతను తనకు అప్పగించవలసిందనీ, కృత్రిమశుక్రసంపర్కం న్యాయబద్ధమని నిర్ణయించవలసిందనీ, ఆమె ఆ దావాలో కోరింది.

ఇలినాయిస్ రాష్ట్రంలో కృత్రిమ సంపర్కం నక్రమమేనని చెప్పేచట్టమేమీ లేదు. అందువల్ల గోర్మన్ తీర్పింగ్ ఈ రాష్ట్రంలో కృత్రిమ సంపర్కంవల్ల జనించిన అనేకమంది పిల్లలవిషయంలో సందేహాలు బయలుదేరినవి.

కొన్నివారాలకిందటే హోల్మ్ గ్రేన్ అనే న్యాయమూర్తి ఈ ఒక తీర్పింగ్ ఇస్తూ, ఏవిధంగా జన్మించినా, ఒక వివాహం అమల్లోఉన్న కాలంలో పుట్టినపిల్లలకు ఆ భార్యాభర్తలు తలిదండ్రులకి న్యాయశాస్త్రం భావిస్తుంది" అని అన్నారు.

నాల్గవ ప్రపంచ అడవుల కాంగ్రెసును ఈ నెల 11 వ తేదీన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.

నాల్గవ ప్రపంచ అడవుల కాంగ్రెసు సందర్భంలో డెహ్రాడూన్‌లో అఖిలభారత అటవీసంపద ప్రదర్శనాన్ని 12 వ తేదీన కేంద్ర వ్యవసాయమంత్రి ప్రారంభించారు. ఆ ప్రదర్శనంలోని ఆంధ్ర ప్రాంతి వస్తువుల పాల ఇందులో చూడవచ్చు.

మద్రాసు న్యాయకళాశాల ఆంధ్ర సంఘంవారు, బీద విద్యార్థుల నిధికై పారగన్ టాకీసుహాలులో 'దేవదాసు' నాటకం ప్రదర్శించారు. ఆ సందర్భంలో తీసిన ఫొటో.



మద్రాసు ఆఫీసు: 8/149, బ్రాడ్వే, మద్రాసు.

'ఆసియా సహాయానికి అమెరికా మరొకపథకం తయారుచేయదు'

ప్రభుత్వసలహాదారు సెనెటర్ బ్రిడ్జెస్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 15: ఐరోపాకు మార్షల్ పథకం ద్వారా సహాయం చేసిన ఎత్తులో ఆసియాకు గూడా సహాయం చెయ్యడానికి అమెరికా ఇంకో పథకాన్ని వేస్తున్నదన్న మాట అంతగా నిజం కాదని, మార్షల్ పథకం వంటి పథకాన్ని ఆసియాను గూర్చి సిద్ధంచెయ్యాలని అమెరికా అనుకోవడమే లేదని సెనెటర్ సెల్డన్ బ్రిడ్జెస్ నేడు వెల్లడిచేశారు.

సెనెటర్ బ్రిడ్జెస్ రిపబ్లికన్ పక్షం వాడు. ప్రభుత్వానికి సన్నిహితులయిన సలహాదార్లలో ఒకడు.

ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిచెందుతున్నట్లు కూట్లాడుతూ అమెరికా పెద్దలు దాన్ని అరికట్టడానికి ఇటువంటి పథకాన్ని ఒక దాన్ని తయారు చేస్తున్నట్లు ఈ మధ్య తేగవార్తలు వచ్చాయి. కాని ఈయన ఆ వార్తలను ఖండిస్తూ, ఇటువంటి ఆలోచన ఇంకా ప్రభుత్వాధి నేతలకు కల్గినట్లు కన్పించడం లేదని, అట్టి ఆలోచనను వారు చేయడం లేదని అన్నారు.

ఈయన నేగాక ఐజన్‌హోవర్ ప్రభుత్వంతో అతిసన్నిహితమైన సంబంధం వున్న మరో అధికారి గూడా "ఆసియాకు మార్షల్ పథకం లేదు" అన్నారు. అయితే ఈయన అమెరికా ఈ ఆసియా దేశాలకు చేద్దామనుకుంటున్న సహాయ స్వరూపం ఎట్లా వుంటుందని అనుకుంటున్నారో వివరించాడు. ఈ ఆలోచనలను గూర్చి ఈయన చెబుతున్న దాన్ని బట్టి అమెరికా విదేశీ సహాయ విభాగంలో ఇంకో కొత్త మార్పు వస్తుంది. మిత్రరాజ్యాలుగా లేనిచ రాజ్యాలకు ఆయుధాలు అస్త్రాలు ఇవ్వడం ఎట్లా గూ వుంటుంది. అయితే గ్రాంటులు ఇవ్వడం అంటూ వుండదు. ఏ రాజ్యానికి ఇక గ్రాంట్లు ఇవ్వరు. అప్పులు ఇస్తారు. [illegible]

మరో 30 మంది గీతఖైదీల విడుదల

ఆంధ్రప్రభుత్వ ఉత్తర్వు

కర్నూలు, డిసెంబర్ 14: ఇప్పటికింకా రాజమండ్రి జైలులో ఉన్న మరో 30 మంది గీత ఖైదీలను వెంటనే విడుదల చేయుటకు ఆంధ్ర ప్రభుత్వం యివాళ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ పత్యాగ్రహులు జాగువలో అక్టోబరు 29 న కోరుబద్ద పికెటింగ్ చేసినందుకు అరెస్టు అయినారు. డిశెంబరు 3 న శిక్ష విధించబడింది.

వీరిని తక్షణం విడుదల చేయాలని శ్రీ గౌతులచ్చన్నగారు కేంద్ర హోం మంత్రికి ఆంధ్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గార్గేయపురం సంఘటన

మరో 5 గురుకమ్యూనిస్టుల అరెస్టు

కర్నూలు, డిసెంబరు 15: క్రితం శనివారంనాడు గార్గేయపురంలో జరిగిన సంఘటనల సందర్భంలో, పోలీసువారు యివాళ మరో అయిదుగురు కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. తరువాతి అందర్నీ జామీను మీద విడుదల చేశారు. ఇంతవరకూ, యీ కొటాట సందర్భంలో అరెస్టుచేసి, జామీనుమీద విడిచిపుచ్చిన కమ్యూనిస్టుల సంఖ్య 14.

[illegible]

గోవా విషయంలో బ్రెజిల్ ధోరణి

మారుతున్నట్లు భారత సంపాదకుల భావం

లండన్, డిసెంబరు 14: భారతదేశంలోని గోవా మొదలైన పోర్చుగీసు స్థావరాల విషయమై బ్రెజిల్ ఆదిలో చూపిన పోర్చుగీసు పక్షపాతం క్రమంగా మారుతున్నట్లు భారతీయ పత్రికా సంపాదకులు ఇద్దరు ఇవ్వాళ ఇక్కడ తెలిపిన అంశాలను బట్టి తేలుస్తోంది.

ఈ సంపాదకులు ఎవరంటే ఒకరు భారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు ఎ. డి. మణి. రెండవవారు భారతదేశ భాషాపత్రికా సంపాదకుల సంఘాధ్యక్షుడు ఎ. ఆర్. భట్. వీరు బ్రెజిల్ లో క్రిందటినెల జరిగిన పత్రికా మండలుల త్రైమాసిక సమావేశానికి హాజరై స్వదేశం తిరిగి వెడుతూ ఇక్కడికి వచ్చారు.

భారతదేశంలోని పోర్చుగీసు స్థావరాల సందర్భంలో భారత ప్రభుత్వ వాదంలోకూడా పసత్తున్నదని బ్రెజిల్ గుర్తించినట్లు తమకు తోచిందనీ, ఈ విషయమై చాలామంది తమతో మనస్సు విప్పి మాట్లాడారనీ, పోర్చుగీసుతో తమకుగలసాంస్కృతిక సంబంధం, దాన్ని హిత్యాలే వారి వాదానికి కొంత ప్రాధాన్యమిచ్చినట్లు దేశాయని వారు అన్నారనీ మణి అన్నారు. తాము అక్కడ వుండగా బ్రెజిల్ లో ముఖ్యమైనదిగా ఎంచబడే ఒక పత్రిక గోవా భారతదేశంలో భాగమైపోవటం వ్యాయమని వ్రాసిందని భట్ అన్నారు.

చెంగల్పట్టు జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడు

మద్రాసు, డిసెంబరు 16, చెంగల్పట్టు జిల్లాబోర్డు అధ్యక్షులు ఆర్. గోవిందరాజులు వాయుదుగారి అధ్యక్షతను జిల్లాబోర్డు సభ్యులు నిన్న పైదాపేటలోని బోర్డు కార్యాలయంలో సమావేశమై ఎస్. శ్రీ కృష్ణస్వామిరెడ్డి (కాంగ్రెసు)గారిని వైస్ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు.

త్యాగమూర్తి శ్రీరాములు ఆంధ్రులశ్రద్ధాంజలి

పలుచోట్ల వర్ధంతి సభలు: ఐక్యతతో రాష్ట్రాభివృద్ధికి కృషి జరగాలని ఉద్బోధ

మద్రాసు, డిసెంబరు 16: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి ద్వితీయ వర్ధంత్యుత్సవాన్ని మద్రాసునగర పౌరులు వివిధ ప్రదేశాల్లో నిన్న భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. చెన్నపురి ఆంధ్ర మహాసభ, శ్రీరాములు సేవాసమితి, న్యాయకళాశాల ఆంధ్ర సంఘం, కృష్ణాంపేట నివాసులు వైశ్య సంఘంవారు ఆ త్యాగమూర్తికి శ్రద్ధాంజలులు అర్పించారు.

చెన్నపురి ఆంధ్రమహాసభ

శ్రీరాములుగారి అనన్య సామాన్యమైన త్యాగాన్ని, అప్రమేయమైన ప్రజాసేవా దీక్షను, అకుంఠితమైన దేశసేవనుగూర్చి పలువురు ప్రముఖులు నిన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన విక్టోరియా పబ్లిక్ హాలులో జరిగిన శ్రీరాములు వర్ధంత్యుత్సవ సభలో ప్రస్తుతించారు. సభకు వి. వెంకటశేషయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీరాములుగారి చిత్రపటాన్ని విద్యుత్ జ్యోతులతోను, పుష్పమాలలతోను అలంకరించారు.

ఆంధ్రమహాసభ సాహిత్యశాఖ కార్యదర్శి నీలంరాజు వెంకటశేషయ్యగారు సదస్యులకు స్వాగతమిస్తూ శ్రీరాములు వర్ధంత్యుత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు. శ్రీరాములుగారు శతవిధ్ధ చిలనుమించిన త్యాగాన్ని ప్రదర్శించారనీ, వారి త్యాగఫలితంగా వచ్చిన ఆంధ్రరాష్ట్రం క్రమానుగతమైన అభివృద్ధిని పొందుతోందనీ, మద్రాసు పౌరులు తమ సంస్కృతీ వికాసానికి కృషి చేస్తు శ్రీరాములుగారి ఆశయ సాఫల్యానికి కృషి చేయాలని కోరారు.

పి. వి. ఆర్. శర్మగారు శ్రీరాములుగారితో తమకుగల పరిచయాన్ని ఎరుకచేస్తూ శ్రీరాములుగారు తమ ప్రాణాన్ని బలి యిచ్చిన మహాదాదర్శాల్లో కొన్ని మాత్రమే ఫలించినవనీ, మద్రాసునగరం ఉమ్మడి పరిపాలనలోకి వచ్చినదాకా వారి పవిత్రాత్మకు శాంతి చేకూరిందనీ అందుకు ఆంధ్రులంతా తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చాలనీ తెలియచెప్పారు. పవిత్ర సిద్ధాంతాల ఉద్ధరణకు ఆ మహనీయుడు తమ జీవితాన్ని అర్పించి ఆదర్శప్రజా సేవకుడయ్యారన్నారు.

డా॥ కె. వి. స్వామిగారు, శ్రీరాములుగారి ఔన్నత్యాన్ని వివరిస్తూ మరొక అమరజీవి సిద్ధమైతేగాని విశాలాంధ్ర వచ్చేట్లు లేదనీ, ఆంధ్ర ప్రభుత్వం గర్వించతగిన పనులేమీ చేయలేదనీ, కీచులాడుకుంటున్న ఆంధ్ర నాయకులు శ్రీరాములుగారి ఆత్మను సంస్మరించి ఈ నాడైనా ఏకత్రాటిపైకివచ్చి రాష్ట్రాన్ని అభ్యుదయ మార్గానికి గొనిపోయి, మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాల్లోని ఆంధ్రులకు అండదండగావాలనీ విన్నవించారు.

తాడేపల్లి శంకరంగారు శ్రీరాములుగారి ఆత్మబలిదానంవల్ల గాంధీగారి అనుచరులైన నెహ్రూ ప్రభృతుల హృదయాలు కరిగి రాష్ట్ర నిర్మాణం ఏర్పాటైనదనీ, అట్టి పరమోత్కృష్టమైన త్యాగమూర్తి పవిత్రాత్మను సంస్మరించడంవల్ల సామాన్యులందరు పునీతులు గాగలరని చెప్పారు.

శ్రీ నాగేశ్వరరావుగారు నిర్మాణ కార్యకర్తగా, ఆంధ్రరాష్ట్ర నిర్మాతగా, ఆదర్శమూర్తిగా శ్రీరాములుగారి గుణకీర్తనం చేశారు.

సభాధ్యక్షులు ఉపసంహార వచనాలు పలుకుతూ అధన్యజీవి నామోచ్చారణ మాత్రాన తనువు పులకింపని ఆంధ్రుడు ఉండడనియు, అటి త్యాగమూర్తి విషాదగాథ ఆంధ్ర చరిత్ర ఉన్నంతవరకు ఆంధ్రులు మరువలేరనీ వాకొన్నారు. ఆంధ్ర ప్రభుత్వం ప్రకాశంగారి అధ్యక్షతన సాధించిన ఘనకార్యాలు ఆంధ్రులకు గర్వకారణమైనవిగాని విచారించవలసినవి గాదనీ, మద్రాసు ఆంధ్రులను, రాష్ట్రీతరాంధ్రులనుగూర్చి వారు ఎన్నడూ మరువరని తమకు నమ్మకమున్నదని, తెలియచేశారు. శ్రీరాములుగారివంటి ధన్యజీవుల సంస్మరణం, ఆంధ్రజాతి కుతేజకారకం గాగలదన్నారు.

శ్రీ వెంకటశేషయ్యగారి అభినందనాలతో సభ ముగిసినది.

దక్షిణ భారత వైశ్యసంఘం

శ్రీ పొట్టి శ్రీరాములు ద్వితీయ వర్ధంత్యుత్సవము దక్షిణ ఇండియా వైశ్యసంఘ భవనంలో నిన్న సాయింత్రం శ్రీ వి. జ్వాలా నరసింహంగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ పి. వి. రామరావుగారు అమరజీవి జీవిత విశేషాలు వారి త్యాగమూర్తిని గురించి విపులంగా మాట్లాడారు. కార్యదర్శి శ్రీ కె. వి. కృష్ణయ్య ధన్యవాదాలతో సభ ముగిసినది.

న్యాయకళాశాల ఆంధ్ర సంఘం

చెన్నపట్టణాన్ని, పరిసర ప్రాంతాలనూ కలిపి ప్రత్యేక 'సి' తరగతి రాష్ట్రం చేయటానికి కృషిచేయవలసిన బాధ్యతి మనందరిమీదా ఉన్నదని డాక్టరు తాడేపల్లి శంకరశాస్త్రిగారు నిన్న సాయంత్రం మద్రాసు న్యాయకళాశాల ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన జరిగిన శ్రీ పొట్టి శ్రీరాములు రెండవ వర్ధంతి సందర్భంలో ఉద్ఘాటించారు.

శ్రీ పొట్టి శ్రీరాములు రెండవ వర్ధంతి సందర్భంలో న్యాయకళాశాలలో ఏర్పాటు చేయబడిన ఈసమావేశానికి ఆంధ్ర సంఘ అధ్యక్షులు డి. రామమోహన రావుగారు అధ్యక్షత వహించారు.

డాక్టరు శాస్త్రిగారు శ్రీరాములు దీక్ష సమయంలో తమ అనుభవాలను పూసగుచ్చినట్లు వివరించారు.

డాక్టరు కె. వి. స్వామిగారు ప్రసంగిస్తూ దేశోద్ధారక వాగీశ్వరరావు పంతులుగారు వంటి మహనీయులు కృషిచేసిన ఆంధ్రరాష్ట్రం చిరకాలం శ్రీరాములు ఆత్మార్పణంతో ఏర్పడిందన్నారు.

రాష్ట్రం ఏర్పడిన 18 మాసాలలో సాధించిన అభివృద్ధి చెప్పుకోదగ్గంతగా ఏమీ లేదనీ, పెద్ద నదులపై ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోకుండా, ఎంతసేపూ ప్రభుత్వాన్ని నిలుపుకోటానికి ప్రయత్నించటమే సరిపోయిందనీ ఈ సారియినా రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వ స్థాపనకు పూనుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందనీ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందనీ, చెప్పారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నిధికి న్యాయకళాశాల ఆంధ్ర సంఘంవారు విరాళాన్ని సమర్పించారు.

శ్రీ రాములుగారి గౌరవార్థం కొన్ని నిమిషాలపాటు "రఘుపతి రాఘవ రాజారాం" కీర్తనను అందరూ కలిసి గానం చేశారు. సంఘ కార్యదర్శి ఎమ్. బి. ఎస్. ఆర్. శర్మగారి వందన సమర్పణ చేశారు.

త్యాగరాయనగరంలో సభ

త్యాగరాయ నగర ఆదిఆంధ్ర సేవా సంఘ ఆధ్వర్యాన నిన్న సాయంత్రం గాంధీపురంలో శ్రీరాములు ద్వితీయ వర్ధంత్యుత్సవం జరుపబడినది. ఈసభకు ఎం. సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షులైన ఎం. ఆర్. తిలక్ గారు సంఘభవనంలో శ్రీరాములుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ వారి కార్యదక్షతను త్యాగచింతను కొనియాడారు. ఆయన త్యాగఫలితంగా ఆంధ్ర రాష్ట్రం వచ్చినా ఆయన కోరినతీరున రాష్ట్రం రాలేదనీ, మద్రాసు, పరిసర ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రంగా చేయవలెనని వారు వాంఛించేవారని, మద్రాసు ఆంధ్రులదానిని పూర్తిగా నమ్మాలనీ తిలక్ గారు చెప్పారు. సంఘ కార్యదర్శి శ్రీ టి. రాఘవులు అభినందనాలతో సభ ముగిసినది.

అనంతపల్లి

స్థానికోన్నత పాఠశాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి వర్ధంతి 15 వ తేదీన జరుపబడింది. సదరు సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ పోడూరి కనకభూషణం అధ్యక్షత వహించారు. శ్రీ పాకలపాటి లక్ష్మయ్యగారు ప్రార్థన చేసారు. శ్రీయుతులు గరిమెళ్ళ సుబ్బారావు, సూరికుచ్చి సోమయాజులు, టి. బి. యయ్యన్న, వేము శ్రీరామమూర్తి, అలపాటి గాంధిగారు ఆయన త్యాగమునుగూర్చి, ఆయన మహత్తర శక్తినిగూర్చి ఉపన్యసించారు. అధ్యక్షులు ఆంధ్రవిద్యార్థుల అభ్యుదయమే ఆంధ్రరాష్ట్ర ఔన్నత్యమని, కష్టపడి చదివి అభివృద్ధిలోనికి రావలెనని ఉద్బోధించారు. సభ అనంతరం శ్రీరాములువారి ఆత్మశాంతికి చాలసేపు ప్రార్థనలు చేయబడింది.

తిరువూరు

తిరువూరు తాలూకా కాంగ్రెస్ భవనంలో తిరువూరు పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నేరెళ్ల రామకోటేశ్వరరావుగారి అధ్యక్షతన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి 15 వ తేదీన జరిగింది. తిరువూరు తాలూకా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ కళాటి వెంకయ్యగారు "వందేమాతరం" గీతం పాడారు. పిమ్మట తిరువూరు తాలూకా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ మురుకుంట్ల వెంకటప్పయ్యగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి జీవిత చరిత్రను గురించి చెప్పారు. శ్రీ కళాటి వెంకయ్యగారి ఆధ్వర్యాన "రఘుపతి రాఘవ రాజారాం" కీర్తనను సభికులెలరు పది నిముషముల పాటు ఆలాపించారు. తిరువాతి ఫలహారములు పంచిపెట్టారు.

కర్నూలు

ఈ జిల్లా యువజన కాంగ్రెస్ సంఘంవారు నిన్న పొట్టి శ్రీరాముల వర్ధంతి జరిపారు.

మాచర్ల

మాచర్ల పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు వేమూరామగురువుగారి ఆధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములుగారి వర్ధంత్యుత్సవం జరుపబడినది. ఈసభకు ఎం. సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షులైన ఎం. ఆర్. తిలక్ గారు సంఘభవనంలో శ్రీరాములుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ వారి కార్యదక్షతను త్యాగచింతను కొనియాడారు. ఆయన త్యాగఫలితంగా ఆంధ్ర రాష్ట్రం వచ్చినా ఆయన కోరినతీరున రాష్ట్రం రాలేదనీ, మద్రాసు, పరిసర ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రంగా చేయవలెనని వారు వాంఛించేవారనీ, మద్రాసు ఆంధ్రులదానిని పూర్తిగా నమ్మాలనీ తిలక్ గారు చెప్పారు. సంఘ కార్యదర్శి శ్రీ టి. రాఘవులు అభినందనాలతో సభ ముగిసినది.

అనంతపల్లి

స్థానికోన్నత పాఠశాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి వర్ధంతి 15 వ తేదీన జరుపబడింది. సదరు సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ పోడూరి కనకభూషణం అధ్యక్షత వహించారు. శ్రీ పాకలపాటి లక్ష్మయ్యగారు ప్రార్థన చేసారు. శ్రీయుతులు గరిమెళ్ళ సుబ్బారావు, సూరికుచ్చి సోమయాజులు, టి. బి. యయ్యన్న, వేము శ్రీరామమూర్తి, అలపాటి గాంధిగారు ఆయన త్యాగమునుగూర్చి, ఆయన మహత్తర శక్తినిగూర్చి ఉపన్యసించారు. అధ్యక్షులు ఆంధ్రవిద్యార్థుల అభ్యుదయమే ఆంధ్రరాష్ట్ర ఔన్నత్యమని, కష్టపడి చదివి అభివృద్ధిలోనికి రావలెనని ఉద్బోధించారు. సభ అనంతరం శ్రీరాములువారి ఆత్మశాంతికి చాలసేపు ప్రార్థనలు చేయబడింది.

తిరువూరు

తిరువూరు తాలూకా కాంగ్రెస్ భవనంలో తిరువూరు పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నేరెళ్ల రామకోటేశ్వరరావుగారి అధ్యక్షతన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి 15 వ తేదీన జరిగింది. తిరువూరు తాలూకా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ కళాటి వెంకయ్యగారు "వందేమాతరం" గీతం పాడారు. పిమ్మట తిరువూరు తాలూకా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ మురుకుంట్ల వెంకటప్పయ్యగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి జీవిత చరిత్రను గురించి చెప్పారు. శ్రీ కళాటి వెంకయ్యగారి ఆధ్వర్యాన "రఘుపతి రాఘవ రాజారాం" కీర్తనను సభికులెలరు పది నిముషముల పాటు ఆలాపించారు. తిరువాతి ఫలహారములు పంచిపెట్టారు.

కర్నూలు

ఈ జిల్లా యువజన కాంగ్రెస్ సంఘంవారు నిన్న పొట్టి శ్రీరాముల వర్ధంతి జరిపారు.

మాచర్ల

మాచర్ల పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు వేమూరామగురువుగారి ఆధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములుగారి వర్ధంత్యుత్సవం జరుపబడినది. ఈసభకు ఎం. సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షులైన ఎం. ఆర్. తిలక్ గారు సంఘభవనంలో శ్రీరాములుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ వారి కార్యదక్షతను త్యాగచింతను కొనియాడారు. ఆయన త్యాగఫలితంగా ఆంధ్ర రాష్ట్రం వచ్చినా ఆయన కోరినతీరున రాష్ట్రం రాలేదనీ, మద్రాసు, పరిసర ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రంగా చేయవలెనని వారు వాం

Edited, Printed & Published by S. Sambasiva Rao, Printed at the Andhra Patrika Press, No. 1, [illegible] Madras.